నెరవేరిన ముఖ్యమంత్రి హామీ

● పారిశుధ్య కార్మికులకు రూ.లక్ష నగదు బహుమతి

అందజేసిన కడప జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

- వార్త 2లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 23, జనవరి - 2025 | 8 పేజీలు

..... కంప్యూటర్ ల్యాబ్‌ను .....

ఉపయోగించుకోండి

- అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సూచన

విశాలాంధ్ర-రామాపురం: కంప్యూటర్ ల్యాబ్‌ను ఉపయోగించుకొని డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి విద్యార్థినీ విద్యార్థులకు సూచిం చారు. బుధవారం ఉదయం రామాపురం మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఐసిఐసిఐ బ్యాంకు వారు కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా అందించిన నిధులతో ఏర్పాటు చేసిన 20 కంప్యూటర్లు గల కంప్యూటర్

2లో

పెన్నా నదిలో బూచోళ్లు !

● ఏటి పోరంబోకులో ఆక్రమణలు - పరిశీలించిన అధికారులు

● యధావిధిగా కంచె - కబ్జాపై మంత్రులకు ఫిర్యాదు

విశాలాంధ్ర - యర్రగుంట్ల : ఎర్రగుంట్ల-ప్రొద్దుటూరు ప్రధాన రహదారి పెన్నా రివర్ (నది) లో భూ బకాసురులు పడ్డారు. తుదకు వీరు ఎర్రగుంట్ల నగర పంచాయతీకి ఉద్దేశించిన మంచినీటి సరఫరా వ్యవస్థ బోరుబావులున్న ప్రాంతాన్ని కూడా వదలలేదు. ఇక్కడి 906/1ఎ సర్వే నెంబరులో 122.76 ఎకరాల్లో పెన్నా రివర్ ఉంది. అయితే కాలక్రమంలో రివర్ వ్యవసాయ భూమిగా మారడంతో పాటు నివాస గృహాలు, వ్యాపార సముదాయాలు (కల్యాణ మండపాలు) వంటివి పుట్టుకొచ్చాయి. కల్యాణ మండపాల నిర్వాహకులు వీటి ద్వారా రూ.కోట్లు ఆర్జిస్తున్న సంగతి బహిరంగమే. అడపాదడపా ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చిన అధికారులు వాటిని తొలగించలేకపోవడం వెనుక పనిచేసిన శక్తులేవో అంతుచిక్కడం లేదు. ఫలితంగా ఆక్రమణ పర్వం నిరాటంకంగా కొనసాగుతోంది. ప్రధాన రహదారికి మరో వైపు నదీ గర్భంలో కోటలాంటి ఆఫీసర్స్ క్లబ్‌తో పాటు ఇక్కడే ఫంక్షన్‌హాలు, స్విమ్మింగ్‌పూలు వంటివికూడా ఏర్పాటై ఉన్నాయి. ప్రభుత్వ స్థలాల్లో ఎవరైనా పేదలు పూరిగుడిసెను నిర్మించినా, ఒక ఎకరా ఆక్రమించుకొని వ్యవసాయం చేసుకుంటున్నా ప్రభుత్వ అధికారులు ఆగమేఘాలపై వాటిని తొలగించేందుకు పరుగులు పెడతారు. వందల ఎకరాల ప్రభుత్వ విలువైన భూములను రాజకీయఅండదండలు ఉన్న వారికి దారాదత్తం చేసేందుకు వెనుకాడరు. వారినుంచి కొంతమొత్తం ప్రతిఫలంగా స్వీకరిస్తారు. ఇది అంతా బహిరంగ రహస్యమే.

2లో

హైస్కూల్ ప్లస్‌లను రద్దు చేయడం సరికాదు

● స్కూల్ అసిస్టెంట్లకు న్యాయం చేయాలి

● ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి

విశాలాంధ్ర -కడప : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత పాఠశాలల్లో కొనసాగుతున్న హైస్కూల్ ప్లస్ లను రద్దు చేయడం సరికాదు అని వాటిని యదావిధిగా కొనసాగించి, అందులో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు న్యాయం చేయాలని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కలసపాడులో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో రమణారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో 292 ఉన్నత పాఠశాలల యందు ప్లస్ టూ తరగతులను నిర్వహిస్తున్నారన్నారు. అందులో సుమారు 1850 మంది స్కూల్ అసిస్టెంట్లు ఒక అదనపు ఇంక్రిమెంట్‌తో పిజిటిలుగా పనిచేస్తున్నా రన్నారు.

2

కృష్ణానదీ యాజమాన్య

బోర్డు కార్యాలయాన్ని

సీమలోనే ఏర్పాటు చేయాలి

- మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: ఆంధ్ర ప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం లో, సెక్షన్ 85, సబ్ సెక్షన్ (1),(2) ప్రకారం రాష్ట్ర విభజన జరిగిన 60 రోజుల్లోపుల కేంద్ర ప్రభుత్వం

2

అనుమతిలేని నిర్మాణాలపై చర్యలు తప్పవు

- కడప కమిషనర్ మనోజ్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థ పరిధిలో అనుమతులు లేని నిర్మాణాలపై చర్యలు తప్పవని కడప కమిషనర్ ఎన్.మనోజ్ రెడ్డి అన్నారు. బుధవారం మార్నింగ్ విజిట్‌లో భాగంగా ప్రకాష్‌నగర్, సింగపూర్ టౌన్ షిప్ ప్రాంతాలను ఇంజనీరింగ్ విభాగ అధికారులు శానిటేషన్ విభాగ అధికారులు, టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రకాష్‌నగర్ ఎల్ఐసి వెనుకవైపు నుండి కలెక్టరేట్ ఆపోజిట్ గేట్ వరకు కాలినడక ద్వారా ఆ యొక్క ప్రాంతాన్ని పరిశీలిస్తూ రోడ్డు మరియు డ్రైనేజీ యొక్క సమస్యల గురించి చర్చిం చారు. డ్రైనేజీ నుండి వచ్చి మురికి నీరు సజావుగా వేలుటకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ విభాగ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్‌కు

2

నెరవేరిన ముఖ్యమంత్రి హామీ

కడపజిల్లా - విశాలాంధ్ర బ్యూరో : పారిశుద్య కార్మికుల కృషిని గౌరవిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ముగ్గురు పారిశుద్య కార్మికులకు నగదు బహుమతిని బుధవారం తన ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ... మైదుకూరు మున్సిపాలిటికి చెందిన పారి శుద్య కార్మికులు పి.అమ్ములమ్మ, జి. చెన్నమ్మ, యం.గంగాధర్..లు విలువలు పాటిస్తూ విధులపట్ల అంకిత భావంతో సమాజ శ్రేయస్సుకు ఎంతో విలువైన సేవలందిస్తున్నార న్నారు. ప్రతి రోజు ఉదయం 5.30 గంటలకే విధులకు హాజరై మైదుకూరు రోడ్లు, టౌన్, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం జరుగుతోంది. వీరి కృషి, పట్టుదల ను గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 18 న మైదుకూరు సభలో ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ముగ్గురు పారిశుద్య కార్మికులకు మూడు లక్షల నగదు బహుమతిని ప్రకటించారన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఈ హామీని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ఆ ముగ్గురు పారిశుద్య కార్మికులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున మూడు లక్షల నగదు (చెక్కు రూపంలో) బహుమతిని అందించారు. తమ సేవలను గుర్తించినందుకు పారి శుద్య కార్మికులు ముఖ్యమంత్రికి, కలెక్టరు కు తమ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటుజేసి అదితిసింగ్, మైదుకూరుమున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

బూచోళ్లు

(మొదటి పేజీ తరువాయి) పెన్నానది ఆక్రమణదారులకు అండ ఎవరిది..ఈ వ్యవహారంలో అధికారులు ఎందుకుస్పందించరో బోధపడనిఅంశం.తాజాగా ఎర్రగుంట్ల పురపాలిక నీటి సరఫరా వ్యవస్థను కలిగిఉన్న ప్రాంతాన్ని చదునుచేయ డంతో పాటు బౌండరీలు ఏర్పాటు చేసి కంచె ఫినిషింగ్ చేయడం జరిగింది. ఈవిషయం తెలుసుకున్న ఎర్రగుంట్ల మండల రెవెన్యూ అధికారులతో పాటు నగర పంచాయతీ యంత్రాంగం అక్కడికి వెళ్లింది. అయితే నాలుగురోజులు గడుస్తున్నా వేసిన కంచె వేసినట్లే ఉంది. ఎందుకు ఇలా జరుగుతోందో ఈ ప్రాంత వాసులకు బోదపడడం లేదు. అధికారులు ఎందుకు భూకబ్జాదారుల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారో సమాధానం చెప్పేవారు కరువయ్యారు. పెన్నా రివర్ కబ్జా వ్యవహారంపై రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్, స్థానిక ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి దృష్టికి తీసుకుపోవడతో పాటు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా అధికారులకు పలువురు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

ఉపయోగించుకోండి

(మొదటి పేజీ తరువాయి) ల్యాబ్‌ను, ఆస్ట్రానమీ ల్యాబ్‌ను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రారంభించారు. ప్రస్తుతం మనం కృత్రిమ మేధతో పోటీపడే ప్రపంచంలో ఉన్నా మని, అందువల్ల డిజిటల్ నైపుణ్యాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఐసిఐ సిఐ బ్యాంకు వారు తమ నిధులతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను, ఆస్ట్రానమీ లాబ్ను విద్యార్థిని విద్యార్థులు అందరూ ఉపయోగించుకుని వృద్ధిలోకి రావాలన్నారు. అనంతరం పాఠశాలలో అన్ని వసతులు బాగున్నాయా లేదా అని విద్యార్థులను అడగగా అన్ని వసతులు బాగున్నా యని వారు జవాబు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ డిఇఓ శివ ప్రకాష్ రెడ్డి, ఐసిఐసిఐ బ్యాంకు రాయచోటి శాఖ మేనేజర్ ఏసుదాసు, తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ లేఔట్లలో వేగవంతంగా పనులు చేయండి

రాయచోటి మండలం దిగువ అబ్బవరం పీఎంఏవై-ఎన్టీఆర్ నగర్ గృహ నిర్మాణ లేఔట్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగ వంతంగా పూర్తి చేయా లని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం రాయచోటి రూరల్ దిగువ అబ్బవరం పీఎం ఏవై-ఎన్టీఆర్ నగర్ గృహ నిర్మాణ లేఔట్ లో జరుగుతున్న పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సదరు లేఔట్ మరియు ఏపీ మోడల్ స్కూల్ ఎదురుగా ఉన్న లేఔట్లలో సీసీ రోడ్ల నిర్మాణ ప్రగతి, విద్యుత్ పోల్స్, లైన్ల ఏర్పాటు, నీటి వసతి, ఇతర మౌలిక వసతుల కల్పన, ఆర్చి నిర్మాణం తదితరాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు జారీ చేశారు. అనంతరం వివిధ అంశాలలో చర్చించి తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రాయ చోటి ఆర్డీవో శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఎస్ఈ దయాకర్ రెడ్డి, హౌసింగ్, డ్వామా పీడీలు శివయ్య, వెంకటరత్నం, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ప్రసన్నకుమార్, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, ఆర్ అండ్ బిఎస్ ఇ.సహదేవరెడ్డి విద్యుత్తు, హౌసింగ్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి) ఇపుడు ప్లస్ టూలను రద్దు చేస్తే గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు డ్రాపవుట్లుగా మారి ఉన్నతవిద్యకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు. అదే విధంగా ఈ ప్లస్ టూ పాఠశాలల యందలి పిజిటిల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే కెజిబివిలు, గురుకులాలు, మోడల్ స్కూళ్లు అన్నింటిలో ప్లస్ టూ కొనసాగుతున్నపుడు ఉన్నతపాఠశాలల యందు కొనసాగిస్తే తప్పేంటన్నారు. ప్లస్ టూ పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు రెగ్యులర్ టీచర్లను నియమించాల్సింది పోయి మూసివేస్తామనే ఆలోచనను విరమించుకోవాలన్నారు. అదే విధంగా ప్రాథమికోన్నత పాఠశాలలను కూడా ఉన్నత పాఠశాలలుగా అప్ గ్రేడ్ చేస్తే ఫరవాలేదు కానీ, విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే కారణంతో ప్రాథమిక పాఠశాలగా డీగ్రేడ్ చేస్తామనడం, ఒకవేళ కొనసాగించినా ఎస్జీటీలతో బోధన సాగిస్తామనే ఆలోచన సబబు కాదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం.శేఖర్ బాబు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి, మండలశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సి.వెంకటరెడ్డి, బి.ఎస్వీ.ప్రసాద్, జిల్లా కౌన్సిలర్ ఎం.బాలరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీమలోనే ఏర్పాటు చేయాలి

(మొదటి పేజీ తరువాయి) గోదావరీ నదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని తెలం గాణాలో,కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాల యాన్ని ఆంధ్ర ప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దురదృష్ట వశాత్తూ 10 సంవత్స రాల 7 నెలలు అయినప్పటికీ కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయం ఆంధ్ర ప్రదేశ్ కు రాకుండా తెలంగా ణాలోని హైదరాబాద్ లోనే ఉంచారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ పట్ల కేంద్రంలో వున్న బిజెపి ప్రభుత్వ నిర్లక్ష్యం,ప్రాంతీయ పార్టీలు అయిన టిడిపి, వైకాపాల చేతగాని తనం ఇందుకు కారణమన్నారు. ఈ బోర్డుకు విస్తృత అధికారాలు వుంటాయి.కృష్ణా నది మీద అటూ తెలంగాణాలో,ఇటు ఆంధ్రప్రదేశ్ లో నిర్మించిన, నిర్మాణం లో వున్న,నిర్మించబోయే సాగునీటి ప్రాజెక్టుల,జల విద్యుత్ కేంద్రాల అడ్మినిస్ట్రేషన్, రెగులేషన్, మెయిన్ టేనెన్స్,ఆపరేషన్ ఇవన్నీ కూడా బోర్డు పరిధిలోకి వస్తాయని తెలిపారు. కృష్ణా నది మీద వున్న ప్రధాన ప్రాజెక్టులలో ఎక్కువ భాగం రాయలసీమలోని శ్రీశైలం జలాశయం ఆధారంగా ఉన్నాయన్నారు. తెలుగు గంగ, గాలేరు - నగరి, హంద్రీ నీవా, వెలుగొండ,కల్వకుర్తి, ఎస్ఆర్‌బీసీ,శ్రీశైలం కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలు ఇవన్నీ కూడా శ్రీశైలం జలాశయం ఆధారంగా ఉంద న్నారు. కాబట్టి బోర్డు కార్యాలయాన్ని రాయలసీమలో ఏర్పాటు చేయడం సమం జసం,న్యాయమన్నారు. కానీ దురదృష్ట వశాత్తూ ఈ కార్యాలయాన్ని విజయ వాడలో ఏర్పాటు చేయాలని చంద్ర బాబు,విశాఖలో ఏర్పాటు చేయాలని జగన్ బోర్డుకు లేఖలు వ్రాయ డం గర్హనీయమన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన బోర్డు సమావేశంలో బోర్డు కార్యాలయాన్నిఆంధ్ర ప్రదేశ్‌లోని విజయవా డకు తరలించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌కు తరలించాలని నిర్ణయించడం హర్షణీయమని, అదే సమయం లో రాయల సీమలోని కర్నూల్ కు తరలించకుండా విజయవాడకి తరలించాలని నిర్ణయించడం బాధాకరమన్నారు.రాయలసీమకు ఇప్పటికే అనేక అన్యాయాలు జరిగాయి. మరొక్కసారి అన్యాయం జరగడం భావ్యం కాదన్నారు. కాబట్టి కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని రాయలసీమలోని కర్నూల్‌లో ఏర్పాటు చేసేటట్లు బోర్డు,రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి చేస్తున్నట్లు తులసిరెడ్డి వెల్లడించారు.

చర్యలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి) ఆదేశించారు. కలెక్టరేట్ గేట్ ఎదురుగా ఉన్నటువంటి రోడ్డు నిర్మాణ పనులు యూజీడి నుండి డ్రైనేజ్ నాకు వెళ్ళు మురికి నీరు ప్రక్రియలకు ను తక్షణమే మరమ్మతులు చేయించి విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్ సూచించారు. అక్కడ ఉన్నటువంటి కమర్షియల్ షాపు నుండి వచ్చు వ్యర్థపు నీరుని పైపుల ద్వారా డ్రైనేజీనకు వేలుటకు ప్రణాళికలను చేసుకోవాల్సిందిగా సానిటేషన్ విభాగా అధికారులకు సూచించారు. ఆ ప్రాంతం నందు ఉన్నటువంటి డ్రైనేజీలను పూడికలు ఎప్పటికప్పుడు తీసివేసేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్ గారికి ఆదేశించారు. వర్షాకాలం వచ్చేలోగా ఆ ప్రాంతం నందు ఎటువంటి ఇబ్బందులు కలకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ మరియు శానిటేషన్ విభాగ అధికారులకు సూచించారు. అనంతరం జూనియర్ హార్ట్స్ కాలేజ్ వద్ద జరుగుతున్నటువంటి నిర్మాణ పనులను పరిశీలిస్తూ అనుమతిలేని రూములలో తక్షణమే తొలగించు విధంగా చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లాన్ విభాగ అధికారులకు సూచించారు. నగరం నందు ఎక్కడ కూడా అనుమతి లేని కట్టడాలను తక్షణమే నోటీసులు జారీ చేస్తూ వాటిని తొలగించే చర్యలు తీసుకోవాల్సిందిగా సిటీ ప్లానర్ రమణ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్ , సిటీ ప్లానర్ రమణ , టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ రత్నరాజు , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్, ఇంజనీరింగ్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు ,పబ్లిక్ హెల్త్ విభాగ అధికారులు పాల్గొన్నారు.

ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి

కూటమి ప్రభుత్వం పెద్దపీట

- ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ముస్లిం మైనార్టీ నాయకులు

విశాలాంధ్ర - రాజంపేట: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలలకే ముస్లిం మైనార్టీల సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేయడం అభినందనీయమని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి నియోజకవర్గ అధ్యక్షులు గుల్జార్ భాష హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన గత వైసిపి ప్రభుత్వం ముస్లిం సంక్షేమానికి ఏమాత్రం కృషి చేయలేదన్నారు. ముస్లిం మైనార్టీలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు, యువతను ప్రోత్సహించేందుకు ఎలాంటి పథకాలు అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. కూటమి అధికారం లోకి వచ్చిన వెంటనే మైనార్టీ రుణాలకు పచ్చ జెండా ఉపారన్నారు. ముస్లిం మైనార్టీలు ఉపాధి పొందేం దుకు కిరాణా ,పాన్ ,చికెన్ మటన్ ,పండ్ల దుకాణాలు, కూరగాయల అమ్మకం, ఎలక్ట్రికల్ మరమ్మత్తులు, సైకిల్ షాపులు,ఏసీ ,ఫ్రిడ్జ్, ఆటోమొబైల్స్ స్పేర్, బ్యాటరీ సర్వీసింగ్ అండ్ సేల్స్. చెప్పుల షాపులు, ఆటోమొబైల్. సెక్టారు ట్రాన్స్పోర్ట్ సెక్టార్, ఆటోమొబైల్ యూనిట్లు, జనరిక్ మెడికల్ షాపులు, ఫిట్నెస్ సెంటర్లు, ఫ్యాషన్ డిజైనింగ్ టైలరింగ్ బోటిక్,ఈవెంట్ మేనేజ్మెంట్ మరియు ఫిజియోథెరపీ శిక్షణకు ఈ ఏడాదికి రూ 326 కోట్లతో 49, 218 మంది మైనార్టీలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఇందులో రాయితీ మొత్తము రూ 152.50కోట్లు కాగా. యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకుల నుంచి అంతే మొత్తము అనగా 152.50 కోట్లు రుణంగా ఇస్తారన్నారు. కూటమి ప్రభుత్వములో చంద్రబాబు నాయుడు బిజెపితో భాగస్వామ్యం అయినప్పటికీ కూడా ఇంత పెద్ద మొత్తము రాయితీ రుణాలకు పచ్చ జెండా ఊపినందుకు ఆనందం వ్యక్తం చేశారు.

బలహీన వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-కొండాపురం: బడుగు, బలహీనవర్గాల వారు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి పరచడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యం అని జమ్మలమడుగు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కొండాపురంలో పాత పోలీస్ స్టేషన్ సమీపంలోని గండికోట ప్రాజెక్ట్ వెనుక జలాల వద్ద గంగమ్మ తల్లికి పూజలు చేసి మత్స్యకారుల అభ్యున్నతికై 4లక్షల 50వేల చేప పిల్లలను నీటిలో వదిలారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్య సంపద వృద్ధి కావడం వల్ల మత్స్యకారులు ఉపాధి పొందడంతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని సూచించారు. అదేవిధంగా చేపల వేటకు వెళ్లే సమయంలో మత్స్యకారులు జాగ్రత్తగా ఉండాలని, ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని, భీమా చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు శాంతి, ఎమ్మెల్యే సోదరుడు శివనారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ నాగేశ్వర రెడ్డి, బీజేపి మండల కన్వీనర్ బాలనాగిరెడ్డి, గండ్లూరు శంకర్‌రెడ్డి, లావనూరు నారాయణ రెడ్డి, తాళ్ల ప్రొద్దుటూరు రామాంజనే యులు రెడ్డి, దత్తాపురం మాధవరెడ్డి, చామలూరు సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి, కోడూరు ఎంపీటీసీ రామమునిరెడ్డి, అరుణ్‌కుమార్ రెడ్డి, గోరుశెట్టి బాబు, కొండాపురం బుజ్జి, మండల అభివృద్ధి అధికారి నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ



విశాలాంధ్ర -పోరుమామిళ్ల రూరల్ : ఎస్ఐ కొండారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహన దారులకు చలానాలు విధించారు. హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించి ప్రాణాలకు రక్షణ కల్పించుకోవాలన్నారు. ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న వారికి, వాహన రికార్డులు పరిశీలించి లేని వారికి కూడా ఫైన్ విధించారు. డ్రైవింగ్ సమయంలో వాహనదారుడు తప్పనిసరిగా ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్సు, పొల్యూషన్ సర్టిఫికెట్స్ దగ్గరవుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దుర్గాప్రసాద్, పోలీసులు పాల్గొన్నారు.

నైతిక విలువలతో కూడిన విద్యనందించాలి: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించినప్పుడే ఆ విద్యకు సార్థకత ఉంటుందని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. స్థానిక వివేకానంద ఉన్నత పాఠశాల బుధవారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో తులసిరెడ్డి, రామకృష్ణ మఠం ఉపాధ్యక్షుడు సన్ని వాసానంద స్వామి, ఎస్ఐ తిరుపాల్ నాయక్ లుపాల్గొన్నారు. తులసిరెడ్డి మాట్లాడుతూ అన్ని సంపదలోకెల్లా విద్యా సంపద గొప్పదని, నైతిక విలువలు లేని విద్య సమాజానికి ప్రమాదకరమని తెలిపారు. నైతిక విలువ లేని విద్య సప్త మహాపాతకమన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి పాఠశాలను ప్రారంభించా రన్నారు. పిల్లలకు బాల్యం నుంచే సేవగుణం కలిగే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సాహించాలని స్వామి సన్నివాసానంద ఉద్బవించారు. అలాగే చిన్నప్పటి నుండి అబద్దాలు చెప్పకుండా నిజాలు పిల్లలకు చెప్పే అలవాటును పిల్లలకు నేర్పాలని ఎస్ఐ తిరుపాల్ నాయక్ వెల్లడించారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అంద జేశారు. కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న, రమణ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నాక్‌లో టైలరింగ్ పై శిక్షణ ప్రారంభం

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధి లోని నాక్ ట్రైనింగ్ సెంటర్ నందు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ఆధ్వర్యం లో కొత్తగా దర్జీ శిక్షణా కార్యక్రమం బుధ వారం ప్రారంభించినట్లు నాక్ అసిస్టెంట్ డైరెక్టర్ రాకేష్ తెలిపారు. ఆయన మాట్లా డుతూ ఈ శిక్షణకు 25మంది లబ్ది దారులు హాజరవుతున్నారన్నారు. శిక్షణ అనంతరం వీరికి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ధ్రువీకరణ పత్రంతో ఉపకారవేతనం తోపాటు టూల్ కిట్ అందిస్తామన్నారు.. నాక్ నందు ప్రధాన మంత్రి విశ్వ కర్మ యోజన ద్వారా ధోబీ(చాకలి), కార్పెంటర్(వెక్కపని), తాపీ మేస్త్రి, బార్బర్(మంగలి) లబ్ది దారులకు కూడా శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన కార్యక్రమానికి దరఖాస్తు చేసుకొని ధ్రువపత్రం కలిగిన వారు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించు కావాలని కోరారు. అంతే కాకుండా ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరు అయిన వారికి మధ్యాహ్న భోజన వసతి కూడా కల్పిస్తారన్నారు. కావున పులివెందుల పట్టణ పరిసర ప్రాంతాలవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.మరిన్ని వివరాలకు పులివెందుల లోని నాక్ శిక్షణా కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు.

అమిత్ షాను తొలగించే వరకు పోరాటం ఆగదు: కాంగ్రెస్ ఇన్‌చార్జి ధ్రువకుమార్

విశాలాంధ్ర-పులివెందుల: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాను కేంద్ర మంత్రివర్గం నుంచి తొలగించే వరకు పోరాటం ఆగదని కాంగ్రెస్‌పార్టీ పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి ధ్రువకుమార్‌రెడ్డి తేల్చిచెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి పిలుపు మేరకు, జైబాపు,జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కడప నగరంలో బుధవారం నిర్వహించిన ర్యాలీలో జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి, పులివెం దుల నియోజకవర్గ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువ కుమార్‌రెడ్డి, జిల్లాలోని అన్ని నియోజక వర్గ ఇన్‌ఛార్జ్‌లు, పులివెందుల మండలాధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డిల పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ధ్రువ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న నిరం కుశ పాలనకు వ్యతిరేకంగా, రాజ్యాంగంపై దాడులు, జాతీయ నాయకులకు అవమాన పరిచే విధంగా మాట్లాడుతున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, రాజ్యాంగం యొక్క స్ఫూర్తిని ప్రతి పౌరునికి తెలియాలని ఉద్దేశంతో కరపత్రాలు పంపిణీ చేయడం జరిగిం దన్నారు. అదే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముందుకు తీసుకెళ్తామని, అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించేంతవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల కాంగ్రెస్ నాయకులు తూపల్లి రాజారెడ్డి,సాయి, వినయ్ కుమార్, ప్రసాద్, షణ్ముక్, ప్రమోద్, బాబు, కుమార్, మోహన్ పాల్గొన్నారు.

ఎంపీ అవినాష్‌కు బాలయ్య కృతజ్ఞతలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : తన నియామకానికి సహ కరించిన కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డిని ఎర్రగుంట్ల మండల జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య కలుసుకొని సత్కరించారు. దుశ్శాలువలు, పూలమాలలతో అవినాష్‌రెడ్డికి బాలయ్య కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సీపీ మండల కన్వీనర్‌గా తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున బాలయ్య ధన్యవాదాలు తెలిపారు. మండలంలో పార్టీ పటిష్టతకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తమ్మిశెట్టి ప్రకటించారు. ప్రజలతో మమేకమవుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు శ్రేణులకు అందుబాటులో ఉంటానని బాలయ్య పేర్కొన్నారు.

పాతపద్ధతిపైనే కృష్ణాజలాలను పంపిణీ చేయడం హర్షణీయం: కాంగ్రెస్

విశాలాంధ్ర-పులివెందుల: ఉభయ తెలుగు రాష్ట్రాలకు పాత పద్ధతిపైనే కృష్ణా జలాలను పంపిణీ చేయాలని కృష్ణా నది యాజమాన్య బోర్డ్ తీసుకున్న నిర్ణయం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి, శివలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణా జలాల నీటి వాటాలో తమ రాష్ట్రానికి కూడా సగం వాటా అంటే 50శాతం నీళ్లు కావా లని ఆ రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా బోర్డు దృష్టికి తీసుకెళ్లింది అన్నారు. ఈ విషయమై హైదరాబాద్ జల సౌధలో మంగళవారం ఇరు రాష్ట్రాల ముఖ్య అధికారులతో చైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన సమా వేశం ఏర్పాటు చేసిందన్నారు.ఈసమావేశంలో పాతపద్ధతిపైనే ఆంధ్రప్రదేశ్‌కు 66శాతం (512టిఎమ్ సిలు) అలాగే తెలంగాణకు 34 శాతం (299 టిఎమ్ సిలు)జలాలను కేటాయిస్తామని కృష్ణా బోర్డు వెల్లడించడం హర్షనీయమన్నారు. గతంలో కూడా ఇదే విషయాన్ని బచావత్ ట్రిబ్యునల్ స్పష్టం చేసి న విషయాన్ని వారు గుర్తు చేశారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు వచ్చేవరకు పాత పద్ధతిని నీటి కేటాయిం పులు చేస్తామని బోర్డు స్పష్టం చేయడం అభి నందనీయ మన్నారు. అలాగే హైదరాబాద్‌లో ఉన్న కృష్ణానదీయాజమాన్యం బోర్డును అమరావతికి కాకుండా రాయలసీమలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఈ విషయాన్ని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు, తులసిరెడ్డి, ప్రెసిడెంటు విజయజ్యోతిల దృష్టికి తీసుకెళ్తామన్నారు. రాయలసీమలోనే ఏర్పాటు చేసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొస్తామని వారు తెలిపారు.

గండిక్షేత్రంలో అన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర-వేంపల్లి: చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో నిర్వ హించే శాశ్వత నిత్య అన్నదాన పథకానికి అన్నమయ్య జిల్లా కలకడ మండలం దేవులపల్లికి చెందిన అంజన కుమార్ ధర్మపత్ని మేనకా దేవి దంపతులు రూ.51,116లు ఇచ్చినట్లు ఈవో వెంకటసుబ్బయ్య తెలిపారు. దాతలకు తీర్థప్రసాదాలను అందజేసినట్లు వారు వెల్లడిం చారు. కార్యక్రమంలో అర్చకులు కేసరి స్వామి,మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

మల్బరీ -పట్టు పరిశ్రమకు ఆధారం రైతులకు లాభదాయకం :ఏడి రవీంద్రనాద్

విశాలాంధ్ర-సుండుపల్లె : మల్బరీ-పట్టు పరిశ్రమకు ఆధా రం రైతులకు లాభదాయకమని సిరికల్చర్ ఏడి రవీంద్రనాథ్ పేర్కొన్నారు. బుధవారం మం డల పరిధిలోని మడితాడు పం చాయతీ కొండ్రెడ్డిగారి పల్లెలో సిరికల్చర్ అధికారులు, శాస్త్రవేత్తలు మల్బరీ సాగుపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు పట్టు పరిశ్రమ సంయుక్తంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలు తిరుపతయ్య డీ మాట్లాడుతూ సిరికల్చర్ ద్వారా రైతులు మల్బరీ మొక్కలు పెంపకంతో పాటు పట్టుపురుగుల వాటి విధానంపై పురుగులకు తెగుళ్లు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు వివరించారు. మల్బరీ సాగు చేసే ప్రతి రైతు భూ పరీక్షలు తప్పనిసరిగా చేయిం చాలన్నారు. పట్టుపురుగులకు ప్రధాన ఆహారం మల్బరీ ఆకులు పట్టుపురుగులకు ప్రధాన ఆహారం. ఈ ఆకులలో ఉండే ప్రోటీన్లు, విటమిన్లు పట్టుపురుగుల వృద్ధికి, పట్టు ఉత్పత్తికి ఎంతో ఉపయోగ పడతాయి. వివిధ రకాల మల్బరీ చెట్లు ఉన్నాయి. ప్రతి రకం చెట్టుకు తనకంటూ ప్రత్యేకమైన లక్షణాలు ఉంటాయి. మల్బరీ చెట్లను సాగు చేయడం కొంత సులభం. కానీ పట్టుపురుగులకు తగిన ఆహారాన్ని అందించేలా ఆకులను పెంచడానికి కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. తద్వారా రైతులకు లాభాలు పట్టు పరిశ్రమలో అధిక డిమాండ్ ఉందన్నారు.పట్టుపురుగులను పెంచి ఆదాయం పొందవచ్చన్నారు.పట్టు పరిశ్రమ రైతుల ఆర్థిక స్థితిని మెరుగు పరచడంలో ముఖ్య పాత్ర వహిస్తుందని ప్రభుత్వాలు మల్బరీ మొక్క లు, పట్టుపురుగుల గుడ్లు, ఇతర పరికరాలపై సబ్సిడీలు ఎస్సీ ఎస్టీ రైతులు ఒక ఎకరాకు 90% సబ్సిడీ 27,వేలు, ఇతరులు 22వేల 700,75 శాతం సబ్సిడీ పొందవచ్చన్నారు,మల్బరీ మొక్క నాటిన 45 రోజుల రైతుల అకౌంట్లోకి జమవుతుందన్నారు,అలాగే షెడ్డు ఏర్పా టు కొరకు ఎస్సీ ఎస్టీలకు 90% 4 లక్షల5వేలు ఇతరులకు 75% 3 లక్షల 37,500 సబ్సిడీ ఉందని రైతులు సద్వినియోగం చేసుకోవా లన్నారు. వ్యవసాయంలో అన్ని పంటల కన్నా మల్బరీ పట్టుపురుగుల పెంపకం సాగు చాలా సులభమని జాగ్రత్తలు తీసుకుంటే అధిక లాభాలు పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు భగవాన్ సహాయ రెడ్డి, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి,సిరికల్చర్ అధికారులు, నాగ సుబ్బరాయుడు, రెడ్డి నాయక్,సిరికల్చర్ వ్యవసాయ శాస్త్రవేత్తలు,రైతులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెండు లక్షల విలువైన పరికరాలను అందజేసిన ఎడబ్ల్యూఎఆర్ డబ్ల్యూ గ్రూప్

విశాలాంధ్ర - ఖాజీపేట : హైదరాబాద్ కు చెందిన ఎ డబ్ల్యూ ఎఆర్ డబ్ల్యూ గ్రూప్ వారు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా సహకారంతో రూ.2 లక్షల విలువైన అత్యాధునిక వైద్య పరికరాలను అందజేశారు. ఇందులో నాలుగు వెయిటింగ్ చైర్స్, ఒక ఫ్రిజిసర్, ఒకటి లేబరీ రూమ్ టేబుల్, రెండు వీల్ చైర్స్, ఒక వాటర్ పూరిఫైర్,రెండు బిపి మేషిన్లు, నాలుగు ఐవీ సాండ్లు, ఆరు మంచాలను స్థానిక వైద్య సిబ్బందికి అందజేశారు. ఈ కార్య క్రమంలో ఎడబ్ల్యూఎఆర్ డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ మాధవన్, ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. వరుణ్,ఎస్ బి ఐ కడప రీజినల్ మేనేజర్ శ్రీవాణి కిషోర్ కుమార్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి అయేషా సుల్తానా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులు పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - జమ్మ లమడుగు : మండ లంలోని రైతులు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గూడెంచెరువు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్. జి. జాన్ సుధాకర్ బాబు పేర్కొన్నారు. బుధవారం జమ్మలమడుగు మండలంలోని టీ బొమ్మ గ్రామంలో పశువులకు ఉచితంగా టీకాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 20 నుండి 31వ తేదీ వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహి స్తున్నామన్నారు. 1500 గొర్రెలు, 257 మేకలు, 36 దూడలు, 62గేదెలు నట్ట నివారణ, ఎలుక పాములు మందులు తాపించా మన్నారు. అలాగే 8 గర్భకోశ చికిత్సలు,6 చూలు పరీక్షలు, 85 సాధారణ చికిత్సలు, 35 కోళ్లకు తెగుళ్ల నివారణ టీకాలు అం దించామన్నారు, దూడలకు గొంతువాపు టీకాలు వేశామన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వచ్చే నెల 20న ఆలూరులో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర-పులివెందుల: వచ్చే నెల 20వ తేదీన కర్నూల్ జిల్లా ఆలూరు పట్టణంలో బహుజన ట్రైమ్స్ స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు స్టూడెంట్స్ ప్రొటె క్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 20వ తారీఖున ఆలూరు పట్టణం లోని ఇబ్రహీం ఫంక్షన్ హాల్ ఎల్లార్తి రోడ్డులో మెగా జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుండి దాదాపు 60 పైచిలుకు కంపెనీలు పాల్గొంటున్నాయ న్నారు.పదవ తరగతి ఇంటర్మీడియట్ డిగ్రీ పీజీ ఐటిఐ డిప్లమో బీటెక్ అర్హత కలిగిన నిరుద్యోగులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందగలరని బహుజన ట్రైమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ దుర్గా ప్రసాద్, పైడిపల్లి కిషోర్‌లు తెలిపారు వివరాలకు 9966929835, 807440 4985, 958127 2375, 9959911147 సంప్రదించాల్సిందిగా కోరారు.

తిప్పలూరులో పశువైద్య శిబిరం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని తిప్పలూరు గ్రామంలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో ఎర్రగుంట్ల ఏవిహెచ్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి.మునెయ్య, పోట్లదుర్తి, చిలమకూరు పశువైద్యాధికారులు డాక్టర్ జ్యోతి, డాక్టర్ మహేశ్వర్‌రెడ్డి పాల్గొని పశువులకు వైద్య సేవలందించగా వీరికి సిబ్బంది సహకరించారు. ఇందులో భాగంగా 74 పశువులకు చికిత్సలు చేయగా 65 దూడలకు 73 గేదెలకు 300 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు తాపించారు. అలాగే 14 గేదెలకు ఎద సూదులు వేయడంతో పాటు 22 గేదెలకు గర్భకోశ చికిత్సలు చేశారు. పశుసంవర్ధక శాఖ అందిస్తున్న సేవలు, పథకాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని మునెయ్య సూచించారు.

స్పీడ్ బ్రేకర్ వద్ద ప్రమాదాలు..పెయింట్స్ లైటర్స్ ఏర్పాటుకు వినతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక ప్రొద్దుటూరు రోడ్డు ప్రకాశ్‌నగర్ కాలనీ వద్ద ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన స్పీడు బ్రేకర్ వద్ద తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా సాయంకాలం, రాత్రి సమయాల్లో స్పీడ్ బ్రేకర్ కనిపించకపోవడంతో ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. మరీ ముఖ్యంగా రాత్రివేళ ఎదురుగా వస్తున్న వాహనాల లైటింగ్ కారణంగా ప్రమాదాల బారిన పడి క్షతగాత్రులవుతున్నారు.ప్రాణ నష్టం జరుగకమునుపే ఈ స్పీడ్ బ్రేకర్ వద్ద థర్మోప్లాస్టిక్ పెయింట్స్ లైటర్స్‌ను, సూచిక బోర్డును ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

నేషనల్ రోడ్ సేఫ్టీ వారోత్సవాలు

విశాలాంధ్ర - బద్వేలు : నేషనల్ రోడ్ సేఫ్టీ వారోత్సవాల్లో భాగంగా జీఈ రెన్యువేబుల్ విండ్ మిల్స్ వారి ఆధ్వర్యంలో బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్, ఎస్ఐలు సత్యనారాయణ, రవి కుమార్ సిబ్బంది, బద్వేల్ టౌన్ లోని కాలేజీలలోని విద్యార్థులతో కలిసి బద్వేల్ పోలీస్ స్టేషన్ నుండి సిద్ధవటం రోడ్ లోని ఆర్టీసీ బస్టాండ్ వరకు ట్రాఫిక్ అవగాహన ర్యాలీ చేశారు. హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించడం, ట్రాఫిక్ రూల్స్ పాటించడం పైన అవగాహన ర్యాలీ నిర్వహించారు. అక్కడ నుండి బద్వేల్ నాలుగు రోడ్ల సెంటర్ నందు మానవహారం గా ఏర్పడి ప్రజలకు మద్యం తాగి డ్రైవ్ చేయడం మృతికి ఆహ్వానం. అను రోడ్డు భద్రత నియమాల గురించి బద్వేల్ పోలీస్ వారు ప్రజలకు అవగాహన కల్పించారు.

మొక్కుబడిగా బోగస్ పింఛన్ల ఏరివేత: కాంగ్రెస్

విశాలాంధ్ర-వేంపల్లి:మండల వ్యాప్తంగా బోగస్ పింఛన్ల ఏరివేత మొక్కుబడిగా సాగుతోందని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ సుబ్రమణ్యం ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా బొగస్ పింఛన్లు మంజూరయ్యాయన్నారు. కొంత మంది వైకల్యం పేరిట అక్రమంగా ధ్రువీకరణ పత్రాలు పొందిన వారందరూ నేటికి పింఛన్లు అందుకుంటున్నారన్నారు. దీని వల్ల అసలైన వికలాంగుడికి అన్యాయం జరుగుతోందన్నారు. వైకల్యం నిర్ధారించే వైద్యుల చేతులు తడపడంతో కొంత మందికి పింఛన్లను గత ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. వైకల్యం లేకున్నా తప్పుడు ధ్రువపత్రాలను సమర్పించి పింఛన్లను చేజిక్కించుకున్నట్లు ప్రభుత్వానికి స్పష్టమైందన్నారు. గతం గతహా ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వం అధికారం చేపట్టిందన్నారు. అధికారం చేపట్టిన వెనువెంటనే బోగస్ పింఛన్లపై దృష్టి సారించిందన్నారు. ఆ మేరకు వడబోత విధానాన్ని ఎన్డీయే ప్రభుత్వం అమలు చేసేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా బోగస్ పింఛన్లను ఏరివేసేందుకు అధికార యంత్రాంగం నడుం బిగిం చిందన్నారు. కానీ ఇక్కడే మోసం, కిరికిరి జరుగు తోందన్నారు. దేవుడు వరచ్చినా పూజారి వరమివ్వడన్న సామెత గుర్తుకువస్తోందన్నారు. ఈ విషయానికి వస్తే వేంపల్లె మండల వ్యాప్తంగా లెక్కలేనన్ని బోగస్ పింఛన్లు ఉన్నాయన్నారు. వీటిని తొలగించేందుకు చేపట్టిన బోగస్ పింఛన్ల ఏరివేత ప్రక్రియ నత్తనడకన లేదా మొక్కుబడిగా సాగుతోందని కొంత ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బోగస్ పింఛన్లను ఏరివేసేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

ఎల్ఐసిలో తక్షణమే నూతన నియామకాలు చేపట్టాలి : కార్యదర్శి రామకృష్ణారెడ్డి

విశాలాంధ్ర -రాజంపేట: లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ సంస్థలో ఖాళీగా ఉన్నటువంటి పోస్టులకు తక్షణమే నూతన నియామకాలు చేపట్టాలని యూనియన్ కార్యదర్శి రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఐసి యాజమాన్యం ప్రకటించిన మేరకే భర్తీ చేయని 2,700 మంది అసిస్టెంట్ల ఖాళీగా ఉన్నాయని, క్లాస్ 4 నూతన నియామకాలు చాలాకాలంగా జరగడంలేదన్నారు, తక్షణం ఈ క్యాడర్లలో రిక్రూట్మెంట్ చేపట్టాలన్నారు. బుధవారం బ్రాంచి అధ్యక్షుడు పి.సుభాష్ చంద్ర ఆధ్వర్యంలో దేశవ్యాప్త పిలుపుమేరకు జరిగిన నిరసన కార్యక్రమాన్ని రాజంపేటలో ఎల్ఐసి ఆఫీస్ ఆవరణంలో చేపట్టారు. గత రెండు సంవత్సరాల్లోనే, 5,400 మంది సిబ్బంది సంఖ్య తగ్గిందని, రాబోయే రెండు మూడు సంవత్సరాల్లో పెద్ద సంఖ్యలో సిబ్బంది రిటైర్ అవుతారని అన్నారు. ఈ నేపథ్యంలో క్లాస్ 3,4 కేడర్లలో తక్షణమే రిక్రూట్మెంట్ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసి లో 86% మంది సిబ్బందికి ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐఐఇఎ) ప్రాతినిధ్యం వహిస్తోందని, అంతర్జాతీయ కార్మిక సంఘం నిబంధనల మేరకు తమ సంఘానికి గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, రాబోయే కాలంలో నూతన నియామకాల కోసం, తమ సంఘానికి గుర్తింపు కోసం ఉద్యమాలు చేయడానికి సిద్ధమని అన్నారు. ఈ నిరసన ప్రదర్శనలో యూనియన్ నాయకులు బి. గంగాధర్, ఐ. లలితమ్మ, వి.రాఘవేంద్ర,ఒ. రాంప్రసాద్,యస్. యమ్. బాషా, జి.వి. సుబ్బయ్య,తదితరులు పాల్గొన్నారు.

వైవీయూ విద్యార్థులు ప్రజాకవులుగా సమాజంలోకి వెళ్లాలి - ఆచార్య మేడిపల్లి

విశాలాంధ్ర-కడప వైవీయూ : వైవీయూ విద్యార్థులు యోగిలా సమాజంలోకి వెళ్లకుండా ప్రజాకవులుగా సమాజంలోకి వెళ్లాలని తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు శాఖ విశ్రాంత ఆచార్యులు మేడిపల్లి రవికుమార్ అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం లో వేమన జయంతి మహోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 'వేమన తాత్విక చైతన్య యాత్ర' అధికారులు, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందితో పరిపాలన భవనం నుంచి మొదలై సైన్సు బ్లాక్ మీదుగా పులివెందుల కడప రహదారిపై నుంచి ప్రధాన ద్వారా నూతన పరిపాలన భవనం వరకు చేరుకుంది. విశ్వవిద్యాలయ ప్రధాన ద్వారం వద్ద వేమన విగ్రహానికి బాధ్య ఉపకుల పతి ఆచార్య కె. కృష్ణారెడ్డి, ప్రధానాచార్యులు ఎస్ రఘునాథ రెడ్డి, బాధ్య కులసచివులు ఆచార్య పుత్తా పద్మా పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆచార్య మేడిపల్లి రవికుమార్ మాట్లాడుతూ వేమన ప్రపంచం విస్తృతం, యోగిగా మార్చి ఒక చట్రంలోకి తీసుకువెళ్లడాన్ని, ఒక వర్గ తనవాడుగా చెప్పుకొనే ప్రయత్నంపై పెదవివిరిచారు. వేమనను అధ్యయనం చేయడం అంటే జీవితాన్ని అనుసరించడమన్నారు. వేమన నాలుగు వందల ఏళ్ల కింద ఏ సామాజిక భావజాలాన్ని అయితే కోరుకున్నారో అది నేటికి నెరవేరలేదన్నారు. వేమన పద్యాలలో సాధారణమైనవి కాకుండా ఆలోచింప చేసేవి విద్యార్థుల సిలబస్లో ఉంచాలని ఆకాంక్షించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య కె. కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వేమన పద్యాలలోని మూలాలను గ్రహించి అందుకు అనుగుణంగా నడుచుకోవాలని, సమాజాన్ని నడిపించాలన్నారు. ప్రధానాచార్యులు ఎస్. రఘునాథరెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ వేమన పద్యాలు సామాన్యుల నాలుకలపై నాట్య మాడుతాయన్నారు. అనంతరం కీలకోపన్యాసకులు ఆచార్య మేడిపల్లి రవికుమార్ను విశ్వవిద్యాలయం తరఫున సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల డీన్లు, ఆచార్యులు, సహ, సహాయాచార్యులు, అకడమిక్ కన్సల్టెంట్లు, స్కాలర్లు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు :డా.వెంకటరావ్

విశాలాంధ్ర-సుండుపల్లె :పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సుండుపల్లి మండలంలో పెద్దినేనికాల్వ పంచాయతీలో చేరుకువండ్లపల్లి, బూదిడేటిపల్లి,గ్రామాలలో బుధవారం పశు ఆరోగ్య శిబిరాలు ఎర్పాటు చేసి 97 పశువులకు ప్రథమ చికిత్స ,6 గర్భకోశా సమస్య గల పశువులకు,4 పశువులకు కృత్రిమ గర్భధారణ,5 పశువులకు సూలు పరీక్ష,12 పశువులకు 18దూడలకు 985గొర్రెలకు మేకలకు నట్టాల నివారణ మందులు, 215 గొర్రెలకు పారుడు వ్యాధికి వాక్సిన్ అందజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ డా.వెంకటరావ్ విజయవాడ,డిస్ట్రిక్ట్ అనిమల్స్ హస్బెండరీ ఆఫీసర్ డా కె. గుణ శేఖర్ పిళ్లే అన్నమయ్య జిల్లా, డిప్యూటీ డైరెక్టర్ డా మాలకొండయ్య రాయచోటి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ లోకేష్ రాయచోటి, డా కె. విజయకుమార్ సహాయ సంచలకులు, డా రవి కుమార్ నారే, డా వెంకటేశ్వర రెడ్డి, టి.సుండుపల్లి,సుండుపల్లిపశు సంవర్ధకశాఖ సిబ్బంది, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

ది హిందూ దినపత్రిక టాబ్లాయిడ్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-సంబేపల్లె:ఆదర్శ పాఠశాల విద్యార్థుల కొరకు ప్రభుత్వం అందిస్తున్న ది హిందూ దినపత్రిక టాబ్లాయిడ్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓడి శ్రీనివాసులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ తెలిపారు. బుధవారం సంబేపల్లె మోడల్ స్కూల్లో విద్యార్థులకు ది హిందూ దినపత్రిక టాబ్లాయిడ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాశాఖ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిని కాంక్షించి విద్యార్థులకొరకు ఈ ప్రత్యేక సంచికలను అందిస్తున్నదనీ, ఈ అవకాశాలను అందిపుచ్చుకుని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలనీ సూచించారు. ఈ సంచిక ద్వారా విద్యార్థులు పఠన నైపుణ్యాలను, భాషా నైపుణ్యాలను, విషయ పరిజ్ఞానమును, ఆంగ్ల పరిజ్ఞానమును పెంపొందించుకోవాలనీ అన్నారు. మండల విద్యాశాఖాధికారి పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులతో మాట్లాడి వారి ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. పబ్లిక్ పరీక్షలకు సమయం ఆసన్నమైందని విద్యార్థులు ఉన్న సమయాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని ఉద్బోధ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నేడు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :గణతంత్ర దినోత్సవ సందర్భంగా కడప నగరంలోని ప్రైవేట ప్రభుత్వ పాఠశాలల నుండి స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేయనున్నట్లు కడప నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కడప నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబోయే స్పోర్ట్స్ మీట్ ఉదయం 9 గంటలకు మున్సిపల్ స్టేడియం నందు క్రింది ఈవెంట్లు నిర్వహించబడుననీ తెలిపారు. 100 మీటర్లు రన్నింగ్ 400 మీటర్లు రన్నింగ్ వాలీబాల్ పాల్గొనవచ్చునని తెలిపారు. కడప నగరపాలక సంస్థ స్పోర్ట్స్ మీట్ 2025కి రిజిస్టర్ చేసుకున్న ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూల్స్ నుండి ఎనిమిదో తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు ఈ ఈవెంట్స్ లో పాల్గొంటున్నారు.

గృహ నిర్మాణ సంఘం అధ్యక్షునిగా రాహుల్ రెడ్డి

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా రాయచోటి ఎస్ ఎన్ .కాలనీ సహకార గృహ నిర్మాణ సంఘం అధ్యక్షుడిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి,మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లి రాహుల్ కుమార్ రెడ్డి నీ ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. పోటీదారులు లేకపోవడంతో 7మంది మెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నికల అధికారి తెలియ జేశారు.6 మంది మెంబర్లు బలపరచడంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

మున్సిపల్ సిబ్బందికి సహకరించాలి :కమిషనర్ మల్లికార్జున

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:మున్సిపల్ కమిషనర్ వి.మల్లి కార్జున పట్టణ పర్యటణలో భాగంగా బుధవారం నాలుగో డివి జన్ వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ సెక్రటరీలకు వారి పరిధిలోని ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి ఇంటింటి చెత్త సేకరణ పూర్తిగా సేకరించి రోడ్ల మీద మరియు కాలువలలో వేయకుండా మున్సిపల్ సిబ్బందికి ఇచ్చి సహ కరించాలని మున్సిపల్ కమీషనర్ వి.మల్లికార్జున పేర్కొన్నారు. చెత్తను రోడ్ల మీద వేయకుండా ప్రజలకు అవగాహణ కల్పిం చారు. అలాగే కేసన్నసత్రం వీధి మరియు శాస్త్రీ నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించి పారిశుధ్య పనులను, ఇంటింటి చెత్త సేకరణను పరిశీలించారు. అదేవిధంగా కొర్రపాడు రోడ్డులోని ప్యారడైస్ లాడ్జి వారు మురుగునీటిని, చెత్తను రోడ్డులో వదులుతున్నారని అక్కడి ప్రజలు కమీషనర్‌కు సమస్య తెలిపారు. ఈ సంద ర్భంగా ఆ ప్రాంతాన్ని పరిశీలించి సంబంధించిన లాడ్జి యజ మానికి బయట వదలకుండా సమస్యను రెండు రోజులలో పరిష్కారం చేయవలసిందిగా సంబంధించిన యజమానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ కే.ప్రభాకర్ దాసు మరియు శానిటరీ ఇన్స్‌స్పెక్టర్లు వి.సుబ్బరాయుడు, ఎస్.నూర్‌బాషా పాల్గొన్నారు.

అనాధకు అన్ని తామై అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని అయ్యప్ప స్వామి టెంపుల్ ఎదురుగా రోడ్డు పక్కన కె.రఫీ(47) అనే వ్యక్తి మర ణించాడు. ఆ మృతదేహాన్ని ఎవరూ పట్టించుకోకపోవడంతో అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరూ లేకపోవడంతో అక్కడి స్ధానికులు ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్‌ని సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి బుధవారం హిందూ స్మశాన వాటి కలో హిందూ సంప్రదాయం ప్రకారం అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మెన్ మోరే లక్ష్మణ్ రావు, ఫౌండేషన్ ట్రెజరర్ భార్గవ్ సాయి, ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, సెక్రటరీ నరేంద్ర, వైస్ ప్రెసిడెంట్ బాలు, కృప అగ్ని శరూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకట లక్షుమ్మ, సుమన్ బాబు, శ్రీరామ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయంలోని వృధ్ధులకు సహా యం చేయదలచిన దాతలు ఉంటే 82972 53484, 91822 44150 అనే నంబర్లకు సంప్రదించాలని కోరారు.

అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలి :కాంగ్రెస్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాజ్యసభలో (డిసెంబర్ 17,2024) జరిగిన ప్రసంగంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ, ఇప్పుడు "అంబేద్కర్, అంబేద్కర్" అని పదే పదే చెప్పడం ఒక "ఫ్యాషన్"గా మారిందని, కానీ ప్రతి పక్షాలు దేవుని పేరు అంతగా తీసుకుని ఉంటే, వారు స్వర్గం చేరుకుని ఉండేవారని వ్యాఖ్యానించారు. పై అంశం మీద కాంగ్రెస్ పార్టీ డిసెంబర్ 18, 2024 నుంచి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ అనేక నిరసన కార్యక్రమం చేస్తూ వస్తుంది. అందులో భాగంగా బుధవారం కడప పట్టణంలో కోటిరెడ్డి సర్కిల్ నుంచి ఆర్టీసీ బస్ స్టాండ్ దగ్గర గల అంబేద్కర్ విగ్రహం వరకు డిసిసీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఎన్.డి. విజయజ్యోతి అంబేద్కర్ విగ్రహం వద్ద మీడియా సమా వేశంలో మాట్లాడుతూ, అమిత్ షా పార్లమెంట్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వ్యక్తిత్వాన్ని అవమానించారని ఆరోపించారు. "అమిత్ షా చేసిన వ్యాఖ్యలు అంబ ద్కర్ గౌరవానికి తూట్లు పొడిచినట్లుగా ఉన్నాయి. ఇది భారత రాజ్యాంగ ప్రామా ణికతను దెబ్బతీయడమే. ఆయన వెంటనే రాజీనామా చేయాలి" అని విజయజ్యోతి అన్నారు. అమిత్ షా రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ 2024 డిసెంబర్ 18 నుంచి ఢిల్లీ నుంచి గల్లీ వరకు నిరసనలు చేస్తూనే ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్లో జనవరి 9న అమిత్షా క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థాయి తీర్మానం చేసి అంబేద్కర్ పాదాలు వద్ద అమిత్ షా పేరుతో రాజీనామా లేఖను ఉంచామన్నారు. జనవరి 10న పిసిసి అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి విశాఖపట్నంలో గాంధీ విగ్రహం వద్ద మౌన దీక్ష చేశారన్నారు. జనవరి 11వ తేదీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయవాడలో వివిధ సమూహాలు, సంఘాలు, మరియు వివిధ రంగాలకు చెందిన వారితో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారన్నారు. జనవరి 12వ తేదీ ఆర్టీసీ బస్సులు, మార్కెట్ స్థలాలు రద్దీ ప్రాంతాలలో ఒక పేజీ రాజ్యాంగ ప్రకటన పంపిణీ చేశామన్నారు. బుధవారం కడపలో అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర కార్యక్రమం చేపట్టామన్నారు. అదేవిధంగా 23వ తేదీ పాఠశాలలు కళాశాలలు విద్యాసంస్థల వెలుపల రాజ్యాంగ ప్రకటన పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. ఇవన్నీ భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని అవమానించిన అమిత్ షా రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిసెంబర్ 18 నుంచి అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. ఈ పోరాటం అమిత్ షా రాజీనామా చేసేంతవరకు జరుగుతుందన్నారు. అమిత్ షా తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమిత్ షాను కేబినెట్ నుండి తొలగించాలి. రాష్ట్రపతి ఈ వ్యవహారంపై జోక్యం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పౌరులు పెద్ద ఎత్తున పాల్గొని, అంబేద్కర్ స్ఫూర్తిని కాపాడేందుకు సంఘీభావం వ్యక్తం చేశారు. పాదయాత్రలో పాల్గొన్న వారు కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు అఫ్జల్ ఖాన్, అసెంబ్లీ కోఆర్డినేటర్లు ధ్రువ కుమార్ రెడ్డి,ఇర్ఫాన్ బాషా, చాపాటీ రామ సుధాకర్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీ ఖాన్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుశీల్ కుమార్, నాయకులు అబ్దుల్ సత్తార్, ప్రసాద్ గౌడ్, మొయినుద్దీన్, శ్యామలమ్మ, పి.డి.సంజయ కాంత, ఖాదర్ ఖాన్, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

రిమ్స్‌లో వెల్నెస్ క్లినిక్ ఓపి ప్రారంభం

విశాలాంధ్ర-కడప : ప్రభు త్వ సర్వజన ఆసుపత్రి, కడప నందు బుధవారం ఉదయం 10 గంటలకు డిఎంఈ, ఏపి ఆదేశాల మేరకు వెల్నెస్ క్లినిక్ ఓపి ప్రారంభించడం జరి గినది. ముఖ్యతిథులు గా జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ జి. వి.రమాదేవి,వైద్య కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సురేఖ,రిమ్స్ సిఎస్ ఆర్ ఎం ఓ డాక్టర్ వై.శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ వెల్నెస్ క్లినిక్ వారంలో రెండు రోజులు అనగా సోమవారం, బుధవారం ఓపి నెంబర్ 222లో అందుబాటులో ఉండును ఈ ఓపిని కమ్యూనిటి మెడిసిన్ డిపా ర్ట్మెంట్ వైద్యులు, డైటీషియన్స్, నర్సింగ్ సిబ్బంది నిర్వహిస్తారు. జీవనశైలి మార్పులు వల్ల వస్తున్న వివిధ రకాల వ్యాధులు ఉదాహరణకి బీపీ, షుగర్, గుండె జబ్బులు, కిడ్నీ జబ్బులు వంటివి చిన్న వయసులోనే రావడం జరుగుతుంది. ఇలాంటి వాటిని ముందుగానే గుర్తించి నివారించడానికి ఇక్కడ ప్రత్యేక ఓపి నిర్వ హించడం జరుగుతుంది. ఈ వెల్నెస్ క్లినిక్ ని ప్రజలు సద్వినియోగం చేసుకొని చిన్న వయసులోనే పైన పేర్కొన్న వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవలసిందిగా సూచించారు.కార్యక్రమంలో డాక్టర్ జి.వి. రమాదేవి, సూపరింటెండెంట్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, కడప, డాక్టర్ ఎ. సురేఖ, ప్రిన్సిపాల్, గవర్నమెంట్ మెడికల్ కాలేజీ, కడప, ఎస్‌పిఎం డిపార్ట్మెంట్ హెచ్ఓడి డాక్టర్ గోపి క్రిష్ణ, సిఎస్ఆర్ఎంఓ డాక్టర్ వై.శ్రీనివాసులు, డాక్టర్ ఎస్.ఆర్. రాజేశ్వరి, ఎస్.పి.ఎం విభాగంలోని వైదులు, సిబ్బంది, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-1మాధురీలత, మరియు నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు సంధర్భంగా ఆర్డీఓ మురళీధర్, ట్రాఫీక్ సీఐ దేవకుమార్‌ల ఆధ్వర్యంలో వివిధ కళాశాలలకు చెందిన విధ్యార్ధులతో కలిసి అవగాహణ ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా విధ్యార్ధులకు, వాహణదారులకు అవగాహణ కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్‌కు అనుగుణంగా వాహణాలు నడిపితే ప్రమాదాలు దరి చేరవన్నారు. ద్విచక్ర వాహణదారులు సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ నడపడం ప్రమాదం అన్నారు. హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం అని, మద్యం సేవించి వాహణాలు నడపరాదని అన్నారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకోవద్దని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్‌ను ప్రతి ఒక్కరు పాటించాలని పేర్కొన్నారు. ప్రమాదాలను అరికట్టడానికి అందరూ సహకరించాలన్నారు.

ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్న కబ్జా దారులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : కబ్జాదారులకు అండగా నిలుస్తున్న రెవి న్యూ యంత్రాంగం అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో భూకబ్జాలకు అంతులేకుండా పోయింది అని లిబ రేషన్ రాష్ట్ర నాయకులు, ఒబయ్య, అన్నమయ్య జిల్లా నాయకుడు మావులూరి విశ్వనాథ్, సిగి చెన్నయ్య, తెలిపారు,. పట్టణములోని బుధవారం. ఇందిరమ్మ కాలని సందర్శించిన సందర్భంగా వారు మాట్లాడుతూ రాయచోటి అన్నమయ్య జిల్లాగా పేరు గాంచినప్పటి నుండి ఇక్కడున్న భూములకు రెక్కలు వచ్చివిలువ పెరిగిందనీ,అందువలన ఎలాంటి శ్రమ చేయకుం కొంతమంది వ్యక్తులు డీకే టీ భూములను టార్గెట్గా చేసుకొని ఎక్కడ కనపడితే అక్కడ కబ్జా చేసి వెంచర్లు వేసి తద్వారా కోట్ల రూపాయల గడిస్తున్న పరిస్థితి రాయచోటి పట్టణంలో కనపడుతూ ఉందనీ అన్నారు.. అంతా తెలిసిన కూడా ఏమీ తెలియనట్లు రెవిన్యూ ఉద్యోగులు చోద్యం చూస్తూ ఉన్నారు. అనేకసార్లు కబ్జాలపైన ఫిర్యాదులు చేసినా కూడా స్పందించిన పాపాన పోలేదు.. ముఖ్యంగా అన్నమయ్య పట్టణములో ఇందిరమ్మకాలని, లాంటి పేదల నివసించే ప్రదేశంలో డీకేటి స్థలాలను ఎంపిక చేసుకొని కబ్జాదారులు ఇష్టానుసారముగా డబ్బులు వసూలు చేసుకుంటున్నారు.. కనుక వెంటనే కబ్జాదారుల పైన పోలీసు యంత్రాంగం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. సహకరిస్తున్న వారి పైన పాలనా పరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ డిమాండ్ చేస్తున్నది. ఇందిరమ్మ కాలనీ కాలినేని మొత్తం రిసర్వ్ చేసి కబ్జాదారుల నుండి పేదలకు విముక్తి కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమానికి దిగుతామని హెచ్చరించారు.

దారిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి - సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాల్ల శ్రీనివాసులు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : లక్కిరెడ్డి పల్లి మండలం కస్తూరి రాజుగారిపల్లి గ్రామ పరిధిలోని అగ్రహారం సమీ పంలోని దారిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ రాయ చోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్ది గాళ్ళ శ్రీనివాసులు అన్నారు. బుధ వారం సిపిఐ బృందం ఆక్రమణకు గురైన దారిని రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేనెంబర్ 172 లో గత 100 సంవత్సరాలుగా మినహాయింపు దారిగా ఉన్న స్థలాన్ని భూ కబ్జాదారులు ఆక్రమించి రైతులకు తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారు అదేవిధంగా చెన్నకేశవ స్వామి మాన్యం భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని అటువైపు దాదాపు 150 ఎకరాల పొలం ఉన్న రైతుకు పోవడానికి వీలు లేకపోవడంతో ఉన్న మొత్తం భూమిని సాగు చేయకుండా వదిలేశారు ఈ దారి సమస్యపై దాదాపు 2022 నుండి అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆఫీసులో నాటి స్పందన కార్యక్రమంలో పదుల సార్లు వినతులి ఇచ్చిన స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దాదాపు నాలుగైదు వందల మంది రైతుల పొలాలకు మరియు అటువైపు వెళ్లే పల్లెలకు దారిని ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి టీవీ సుదర్శన్ సిపిఐ మండల నాయకులు యు జగదీష్ ఎం. హరి రైతులు వీరాంజనేయులు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల ఆరోగ్యంతో కూటమి ప్రభుత్వం చెలగాటం

మదనపల్లి ధర్మాస్పత్రిని ప్రైవేట్ పరం చేస్తే సహించేది లేదు

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ హెచ్చరిక

విశాలాంధ్ర-మదనపల్లె : నిరుపేదల ఆరోగ్యంతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతోందని, మదనపల్లి ధర్మాస్పత్రిని ప్రైవేట్ పరం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్. రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు. మదనపల్లి జిల్లా ఆసుపత్రిని ప్రైవేట్ పరం చేయకూడదని ఆసుపత్రి ఎదుట అఖిలపక్ష పార్టీలతో కలిసి సామూహిక దీక్షలు చేపట్టారు. ఈ దీక్షకు షేక్ రెడ్డి సాహెబ్ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన మదనపల్లి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ప్రతిరోజు 1200 నుండి 1500 మంది పేద ప్రజలు వైద్యం చేయించుకోవడానికి ఇక్కడికి వస్తుంటారన్నారు.ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకోలేక ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న పేదలకు ఉచిత వైద్యం దూరం చేసే నిర్ణయాలు మంచిది కాదన్నారు.పేదల వైద్యానికి అధిక ప్రాధాన్యనిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం, అందుకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తోందని, అదేవిధానాన్ని ఏపీలోనూ అమలు చేయాలని చూస్తోందని,టిడిపి జనసేన నాయకులు దీనిని గ్రహించాలని సూచించారు. విశాఖ ఉక్కుకు రూ.11,404 కేటాయించామని గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి ప్రభుత్వం,గతంలో కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉక్కు పరిరక్షణకు చేసిన పోరాటాలు,కేటాయించిన నిధులను మర్చిపోయినట్లు ఉందని విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేట్ పరం చేయాలని చూస్తే సహించేది లేదని,అఖిలపక్ష పార్టీలతో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కుష్టి వ్యాధి నివారణకు కృషి చేద్దాం

విశాలాంధ్ర-గాలివీడు: కుష్టి వ్యాధి ప్రమాదకరమైనదని దాని నివారణకు అందరం కృషి చేద్దామని ఎంపిహెచ్ఓ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆయన బుధవారం వైద్య బృందంతో కలిసి స్థానిక సరస్వతి విద్యానికేతన్ హై స్కూల్లో కుష్టి వ్యాధి నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టి వ్యాధి సోకిన వ్యక్తులకు స్పర్శ లేని మచ్చ, ముఖము, చెవులు, వీపు మీద నొప్పిలేని బుడిపెలు ఉంటాయన్నారు. కనురెప్పలు, కనుబొమ్మల వెంట్రుకలు రాలిపోవుట, కాళ్లు, చేతులు తిమ్మర్లు, వాపులు వంటి లక్షణాలు ఉంటాయన్నారు. పై లక్షణాలు ఉన్నవారు వెంటనే స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి చికిత్స చేయించుకోవాలని పేర్కొన్నారు. వ్యాధిని బట్టి తగిన మోతాదులు ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది అహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

ధక్షిరాజు అభిరామ్‌ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఓబులవారిపల్లి మండలం గోవిందంపల్లి గ్రామపంచాయతీలోని కొత్తపల్లి గ్రామ వాస్తవ్యులు ధక్షిరాజు శివప్రసాద్ రాజు, సతీమణి విజయ కుమారుడు ధక్షిరాజు అభిరామ్ బుధవారం మొట్టమొదటి పుట్టినరోజు సందర్భంగా కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ను, కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి తనయులు ముక్కా విశాల్ రెడ్డి ని, సాయి వికాస్ రెడ్డి ని, బత్తిన వేణుగోపాల్ రెడ్డి ని శివప్రసాద్ రాజు సతీమణి విజయ ఆహ్వానించారు.ఆహ్వానం మేరకు బుధవారం ఎమ్మెల్యే, విశాల్ రెడ్డి, సాయి వికాస్ రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి వెళ్లి చిన్నారి అభిరామ్ పై అక్షింతలు వేసి ఎల్లవేళలా దేవుని ఆశీస్సులు ఉండాలని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని హృదయ పూర్వకంగా ఆశీర్వదించారు. మీ అందరి ఆశీస్సులతో మా కుటుంబం ప్రజల సేవలో మీ వెంట నడుస్తామని ధక్షిరాజు శివప్రసాద్ రాజు సతీమణి విజయ తెలిపారు. అభిరామ్ పుట్టినరోజు వేడుకలలో మాజీ ఎంపిటిసి ముళ్లపాటి ఈశ్వరరాజు, సాలవ రమణరాజు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు బందువులు అబిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని చిన్నారి అభిరామ్ ను హృదయ పూర్వక ఆశీర్వదించారు.

ఎక్స్‌ట్రూషన్ ప్రక్రియ ద్వారా 3డి ప్రింటింగ్ ఫిలమెంట్‌లను తయారు చేసిన మిట్స్ విద్యార్థులు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ (మిట్స్) లోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో చివరి సంవత్సరం విద్యార్థులు ఫ్యూజ్డ్ ఫిలమెంట్ ఫ్యాబ్రికేషన్ 3డి ప్రింటర్లకు అనుగుణంగా ఎక్స్‌ట్రూషన్ ప్రక్రియ ద్వారా 3డి ప్రింటింగ్ ఫిలమెంట్‌లను విజయవంతంగా తయారు చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రూపశ్రీ ఓజా మార్గదర్శకత్వంలో రూపొందించబడిన ఈ ప్రాజెక్ట్, స్థిరమైన మరియు ఖర్చుతో కూడుకున్న 3డి ప్రింటింగ్ పరిష్కారాల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను పరిష్కరిస్తుంది అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఎస్. ఆదిల్, వై. చైతన్య కుమార్, వై. ధనేష్ రెడ్డి, యు. జయ సూర్య, వి.పీ మహేంద్రల విద్యార్థుల బృందం విఫలమైన మరియు విస్మరించబడిన 3డి-ముద్రిత భాగాలు వంటి రీసైకిల్ చేయబడిన పాలిమర్ వ్యర్థాలను అనగా ప్లాస్టిక్ నీటి సీసాలు, ప్లాస్టిక్ సంచులు మొదలైనవి ఉపయోగించి ఫిలమెంట్‌లను తయారు చేయడంపై దృష్టి సారించారు. రంగులలో ఎరుపు, తెలుపు, నలుపు ల ద్వారా క్రమబద్ధీకరించబడిన ఈ పదార్థాలను ముక్కలు చేసి, ఫ్యూజ్డ్ ఫిలమెంట్ ఫ్యాబ్రికేషన్ ప్రింటర్‌లకు అనువైన అధిక నాణ్యత ఫిలమెంట్‌లను సృష్టించామని విద్యార్థులు తెలిపారు. ఇందులో ఉపయోగించిన పదార్థాలను పునర్వినియోగ ఫిలమెంట్‌లుగా రీసైక్లింగ్ చేయడం ద్వారా, ల్యాండ్‌ఫిల్ ప్రభావాన్ని తగ్గించడం ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడం వల్ల కలిగే తీవ్రమైన పర్యావరణ ఆందోళనను ఈ ప్రాజెక్ట్ పరిష్కరిస్తుంది అని అన్నారు. ఈ ప్రాజెక్ట్ కొత్త 3డి ప్రింటర్ ఫిలమెంట్‌ల తయారీలో ప్లాస్టిక్ వ్యర్థాలను తిరిగి పొందే మరియు తిరిగి ఉపయోగించుకునే సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది అని అన్నారు. ఈ ప్రాజెక్టు ఫలితాలు 3డి ప్రింటింగ్ అప్లికేషన్ల కోసం ఫిలమెంట్ ఉత్పత్తి సామర్థ్యం మరియు విశ్వసనీయతను పెంచుతూ స్థిరమైన అభివృద్ధిని నొక్కి చెబుతున్నాయి అని అన్నారు. ప్రపంచ పర్యావరణ సవాళ్లను పరిష్కరించడంలో వారి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది అని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ ప్రాజెక్ట్ తయారుచేసిన విద్యార్థులను తయారుచేసిన విద్యార్థులను, అధ్యాపకులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ భాస్కరన్ తదితరులు అభినందనలు తెలియజేసారు.

దివ్యాంగుడుకి ట్రై సైకిల్ పంపిణీ

విశాలాంధ్ర-మదనపల్లె: హెల్పింగ్ మైండ్స్ అనేది దశాబ్దం క్రితం ఒక పేరు మాత్రమే... నేడు అది ఒక వటవృక్షం...మదనపల్లె సేవా రంగంలో ఒక సంచలనం...ఇంతింతై వటుడింతై అన్న చందంగా దినదిన ప్రవర్ధమానం చెందుతూ మదనపల్లె కేంద్రంగా ప్రారంభమైన హెల్పింగ్ మైండ్స్ అనే చినుకు వర్షమై...పెను తుఫానుగా మారింది. యూత్ ఐకాన్ సంస్థగా సౌత్ ఇండియా స్థాయిలో సేవలు అందిస్తోంది. రక్తదానం,ఫుడ్ బ్యాంక్,సానిటరీ ప్యాడ్ బ్యాంక్,క్యాన్సర్ భాదితులకు ఉచితంగా విగ్గులు, అనాధ మృతదేహాల దహన సంస్కారాలు,ఉచిత బాడీ ఫ్రీజర్ బాక్స్ సేవలు ఇలా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న హెల్పింగ్ మైండ్స్ సంస్థ.బుధవారం సర్కారు తోపుకు చెందిన కదిరప్ప దివ్యాంగుడు నిస్సహాయత పరిస్థితి గురించి తెలుసుకొని హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో గాజుల రంగమ్మ 20వ వర్ధంతి సందర్భంగా ఉచితంగా ట్రై సైకిల్ పంపిణీ చేశారు.దాతలు గాజుల రమేష్, రూప మాట్లాడుతూ తమకు తోచిన సహాయం చేయడానికి ఎల్లప్పుడూ ముందు ఉంటామని,ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాల్లో ముందు ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు కిరణ్,హర్ష,చైతు,సాంబ,చరణ్ పాల్గొన్నారు.

నేడు వేపులబైలు గ్రామంలో భూముల రీ-సర్వే కార్యక్రమం

విశాలాంధ్ర- పీలేరు : నేడు పీలేరు మండలం వేపులబైలు గ్రామంలో భూముల రీ-సర్వే కార్యక్రమం ఉంటుందని పీలేరు తహాసీల్దార్ బీమేశ్వర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారి అధేశముల మేరకు వేపులబైలు గ్రామం నందు భూముల రీ-సర్వే నిర్వహించబడునని తెలిపారు. ఈ అవకాన్ని రైతులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని అయన తెలిపారు.

టైక్వాండోలో జాతీయ స్థాయికి ఎంపిక

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : హైదరాబాదులోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జనవరి 27, 28, 29 తేదీలలో జరుగు జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు పోరుమామిళ్ల నుండి నలుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. బాలురు విభాగంలో ఎస్ అబ్దుల్ అజిద్. వి.చరణ్ బాలికల విభాగంలో యం.లోక్షిత బి.సాయి ప్రీతి ఎంపికైనారు, ఎంపికైన క్రీడాకారులకు పోరుమామిళ్ల టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి అభినందించి మహిళలపై సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ధైర్యంగా ఎదుర్కొని పోరాడాలి అని జాతీయస్థాయిలో కూడా పథకాలు సాధించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకొని రావాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో కోచస్ ఉస్మాన్. సుభాష్. గోవర్ధన్ ఆంజనేయులు సీనియర్ క్రీడాకారులు రోషన్ కాశి బాబా పాల్గొన్నారని మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు.

నేటి యువతకు స్ఫూర్తిదాయకం నారా లోకేష్

టిడిపి పట్టణ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు

విశాలాంధ్ర -రాజంపేట: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నేటి యువతకు స్ఫూర్తిదాయకం అని రాజంపేట పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు (డిఆర్ఎల్ మనీ) అన్నారు. ఈ సందర్భంగా ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు ఎర్రటి ఎండల సైతం లెక్కచేయకుండా యువ గళం పాదయాత్ర చేసి ప్రజల కష్టాలను, ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్న నాయకుడు నారా లోకేష్ అన్నారు. యువతకు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే విదేశీ ప్రతినిధులతో భేటీ అయ్యి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న నాయకుడు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గురువారం ఆయన జన్మదిన వేడుకలను రాజంపేట పట్టణ కేంద్రంలోని పార్లమెంట్ కార్యాలయం వద్ద అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు నేతృత్వంలో తిరుపతి ఎన్టీఆర్ ట్రస్ట్ వారి సహకారంతో మేగా రక్తదాన శిబిరాన్ని అట్టహాసంగా నిర్వహిస్తున్నామన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బాలికలు ఆరోగ్య సూత్రాలు తప్పక పాటించాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : బాలికలు ఆరోగ్య సూత్రాలు తప్పనిసరిగా పాటించాలని ఎంఈఓ చక్రే నాయక్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక జడ్పీ బాలికల పాఠశాలలో కొనంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి రక్త నమూనాలను సేకరించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓ చక్రే నాయక్ మాట్లాడుతూ పాఠశాలకు వచ్చే ముందు స్నానాలు ఆచరించి పరిశుభ్రతను పాటించాలన్నారు. ప్రతిరోజు ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రం చేసుకుని భోజనం చేయాలన్నారు. ఆరోగ్యకరంగా ఉండాలంటే ఆరోగ్య సూత్రాలు పాటించాలని బాలికలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రవణమ్మ, హెల్త్ సూపర్వైజర్ మణి,ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

హైవేలో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిస్తాం - ఆర్డీఓ



విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : శింగరాయకొండ, మైదుకూరు హైవే నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతుల పొలాలను ఆర్డీఓ చంద్రమోహన్ బుధవారం పరిశీలించారు. పుల్లీడు, నర్సింగ్ పల్లి, చెన్నారెడ్డి పేట, రంగసముద్రం, చెర్లోపల్లి రైతులతో మాట్లాడారు. ఎవరుకూడా కంగారు పడాల్సిన అవసరం లేదు, హైవేలో పొలాలు కోల్పోయి నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం అందిస్తామ న్నారు. రైతులు సంబంధిత తహసీల్దార్‌ను కలిసి రికార్డులు సమర్పించాలని చెప్పారు.

ఓబుల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ సుధా

విశాలాంధ్ర- అట్లూరు: అట్లూరు మండలం కొండూరు గ్రామానికి చెందిన వై.యస్. ఆర్.సి.పి నాయకుడు తిరుపాల్ రెడ్డి బావమరిది ఓబుల్ రెడ్డి అనారోగ్యం తో మంగళవారం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బద్వేల్ శాసనసభ్యులు డాక్టర్ దాసరి సుధా మరణించిన ఓబుల్ రెడ్డి స్వగృహానికి బుధవారంవెల్లి వారి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని పార్టీ పరంగా అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, చౌటపల్లి రాజా రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

పేరుకే 50 పడకలు, అంతా డొల్లే...!

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం పేరుకే 50 పడకల ఆసుపత్రి...బెడ్డుకు దిక్కు లేదు. పేసెంట్లకు కొదవలేదు, డాక్టర్లను మాత్రం వెతుక్కోవాల్సిన పరిస్థితి. ప్రతి రోజు 300 పైనే ఓపి నడుస్తుంది. 14 మంది డాక్టర్లు పని చేయాల్సిన చోట ఏడు మంది డాక్టర్లు మాత్రమే వున్నారు. ఆ వున్న ఏడుమంది కూడా అందుబాటులో వుండరు, కేవలం ముగ్గురు లేక నలుగురు మాత్రమే డ్యూటీలో వుండి పెషేంట్లతో నానా యాతన పడుతుంటారు. మిగిలిన వాళ్ళు రకరకాల కారణాలతో అందుబాటులో వుండరు. లీవు, డే ఆఫ్, క్యాంపులు అని రొటీన్ డైలాగులు చెబుతుంటారు. డిడిఓ సంగతి సరేసరి ఆ పోస్ట్ లో ఎవరున్నారో అర్థం కాదు. ఒకసారి నాగేంద్ర కుమార్ అంటారు, ఒకసారి డాక్టర్ గౌరీ అంటారు. వెళ్లి అడిగితే ఆ పోస్ట్ నాకు వద్దు అని ఒకరు, నేనింకా ఛార్జ్ తీసుకోలేదని మరొకరు. కెప్టెన్ ఎవరనేది తేలకపోతే మరి షిప్ పరిస్థితి ఏమిటో జిల్లా ఉన్నాతాధికారులు చెప్పాలి. ఏ డాక్టర్ ఎపుడు వస్తారో... ఎపుడు వెల్తారో అర్థం కాని పరిస్థితి. కరెంట్ పోతే దీపం వెలుతురులో ఆపరేషన్స్ చేయాల్సిన పరిస్థితి అంట, లైట్లు వుండవు, బెడ్‌కు కూడా కరువు, రిక్వైర్మెంట్ లేక డాక్టర్లు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దోమలను అరికట్టాల్సిన ఆరోగ్య శాఖ దోమలతో కుట్టించుకుంటూ విధులు నిర్వర్తిస్తూ మమ అని పని కానిచ్చేస్తోంది. మొత్తం ఆసుపత్రినే ప్రక్షాళన చేయాలని ప్రజలు కోరుతున్నారు.

గుంతలను పూడ్చిన కౌన్సిలర్ జీలాని బాష

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ పరిధిలోగాల 9వ వార్డు శ్రీనివాస్‌నగర్‌లో రోడ్లపైన గుంతలు ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో స్పందించిన కౌన్సిలర్ జీలాని బాష దగ్గరుండి గుంతలను పూడ్చడం జరిగింది. ఈ గుంతలతో నిత్యం వేలాది మంది ప్రజలు తిరుగుతూ ఇబ్బందులు పడేవారని స్పందించి గుంతలను మున్సిపల్ సిబ్బందిచే పూడ్చడం జరిగిందన్నారు. అదేవిధంగా వార్డులో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.

మోడల్ కిచెన్స్ ఏర్పాటు ప్రాంతాల పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ఆకాంక్షిత జిల్లా అభివృద్ధిలో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద జమ్మలమడుగు మండలంలోనీ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు కానున్న ఆటోమేషన్ ఆఫ్ కిచెన్స్ (మోడల్ కిచెన్) ప్రాంతాలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చిరుకూరి పరిశీలించారు.బుధవారం జమ్మలమడుగు మండలంలోని దేవగుడి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో నిర్మించిన వంటశాల గదులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. ఈ వంట గది ప్లాన్, ఎగ్జిక్యూటివ్ ఏజన్సీ తనని కలవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుకుంటున్నారు వసతులు ఏ విధంగా ఉన్నాయని స్కూల్ హెడ్మాస్టర్ ని అడిగి తెలుసుకున్నారు.అక్కడ వున్న స్కూల్ విద్యార్థినీలతో మాట్లాడి జిల్లా కలెక్టర్ బాగా చదవాలని సూచించారు. అనంతరం జమ్మలమడుగు మండలంలోని మొరగుడి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో వంటశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వంట మాస్టర్ తో ఆయన మాట్లాడుతూ వంట చేయడం ఎప్పుడు ప్రారంభిస్తారు, ఎన్ని గంటలకు అయిపోతుంది పిల్లలకు ఎన్ని గంటలకు వడ్డిస్తారని ఆరా తీశారు. కూరగాయలకు ఎంత ఖర్చు అవుతుంది, ఎన్ని సిలిండర్లు నెలకు అవుతున్నాయి పిల్లలకు భోజనాల ప్లేట్స్ రాగిజావాకు వాడే గ్లాసులను పరిశీలించారు. కట్టెల పొయ్యి వల్ల విద్యార్థులను ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు. అనంతరం ఉపాధ్యాయుల స్టాఫ్ రూమ్ పరిశీలించారు. మొరగుడిలో పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు కానున్న మోడల్ కిచెన్ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం జమ్మలమడుగు మండలంలోని పతేంగే రామన్న రావు పిఆర్ హైస్కూల్ మరియు ఇంటర్ కాలేజ్ వంటశాలను పరిశీలించారు. గతంలో ఎంత మంది

విద్యార్థులు ఉన్నారు ప్రస్తుతం ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారని ఆరా తీశారు. విద్యార్థుల సంఖ్యను పెంచాలని అధ్యాపకులకు సూచించారు.అనంతరం జలవనుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం శాఖ జిఎన్ఎస్ఎస్ విభాగం ప్రాంతంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటుకు గల సానుకూలతలను పరిశీలించారు. అనంతరం జమ్మలమడుగు శివారులోని గవర్నమెంట్ పాలిటెక్నికల్ కళాశాల ను పరిశీలించారు. ఈ కళాశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్లేస్మెంట్స్ ఏ విధంగా వస్తున్నాయి వంటి అంశాలపై అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో ఉన్న ఎలక్ట్రిక్ మిషన్ ల్యాబ్, స్కిల్ హబ్ లను పరిశీలించారు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా మూడు నెలలు ఆరు నెలల కోర్సులు,వర్క్ షాప్ లో నిర్వహించి ఉపాధి కల్పించాలన్నారు. అలాగే విద్యార్థులకు ట్రైనింగ్ ఇచ్చి సోలార్ ప్యానల్ ఇన్స్టాలేషన్, జనరల్ టెక్నీషియన్లు గా ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్టీవో సాయి శ్రీ,డ్వామా పిడి విజయ్ కుమార్,జమ్మలమడుగు తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు వేశారు.. వదిలేశారు

విశాలాంధ్ర- కడపకార్పొరేషన్: కడప నగరపాలక సంస్థ పరిధిలోని 13 వ డివిజన్ వై జంక్షన్ ఓం శాంతి బోర్డు వద్ద నుండి సిసి రోడ్డు వేశారు. ఇటీవల నగరపాలక సంస్థ పరిధిలో ప్యాచింగులు వేసేందుకు అనుమతులు ఇచ్చి ఉన్నారు. అయితే ఓం శాంతి నగర్ బోర్డు వద్ద చేసిన సీసీ రోడ్డుకు ఎటువంటి క్యూరీగ్ లేకుండా వదిలేశారు. ఈ రోడ్డు రాత్రులలో వేశారో ఏమో తెలియదు కానీ వదిలేసేసరికి స్కూటర్లు ఆటోలు వెళ్లి రోడ్డు మళ్లీ గుంతలమయంగా మారింది. కడప నగరపాలక సంస్థ అధికారులు ఉన్నప్పటికీ ఆ రోడ్డు దుస్థితి ని చూసి వదిలేసినట్లే ఉందని పలువురు స్థానికులు వాపోతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి కొత్తగా వేసిన ఈ రోడ్డుకు కొంచెం నీళ్లు చల్లి క్వీరింగ్ అయ్యే విధంగా చూడాలని స్థానికులు వాపోతున్నారు. మరి కొంత మంది స్థానికులు ప్రభుత్వ డబ్బులు ఉందని కాంట్రాక్టర్ విచ్చలవిడిగా రోడ్డు వేసి వదిలేయడం బాధాకరమని అంటున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారికి వివరణ కోరగా. కాంట్రాక్టర్ అందుబాటులో లేడు ఫోన్ చేసిన తీయడం లేదంటూ సమాధానం చెప్పారు. ఇలానే నగరంలో పలుచోట్ల ప్యాచింగులు పేరుతో కుప్పలు కుప్పలుగా వేశారని అక్కడ స్థానికులు చెప్పుకుంటున్నారు. ఇప్పటికైనా కమిషనర్, మున్సిపల్ అధికారులు. ఇటువంటి పనులపై దృష్టి సారించి ఇలా ఎక్కడ జరగకుండా చూసుకుంటే బాగుంటుందనీ పలువురు అనుకుంటున్నారు.

గ్రామాలలో ఉల్లాస్ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి :ఎంపీడీఓ వెంగమునిరెడ్డి

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని గ్రామాల వారీగా నిర్లక్ష్యం ఉండేవారిని అక్షరాస్యలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉల్లాస్ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి అధికారులకు ఆదేశాలు జరిగిందని, మండల అభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి పేర్కొన్నారు బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో, అంగన్వాడి కార్యకర్తలకు, వెలుగు సిబ్బంది , ఈవోలు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి, ముఖ్య మండల అభివృద్ధి అధికారి వారి పర్యవేక్షణ లోని సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి విస్తరణ అధికారి ఈవోపీఆర్డి కుమారరంగయ్య ఆధ్వర్యంలో వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిర్లక్ష్యంగా ఉన్న వారిని అక్షరాసులుగా తీర్చిదిద్ది ప్రతి అంగన్వాడి కేంద్ర పరిధిలో ఉన్న కార్యకర్త నిరక్షగా ఉన్న వారిని గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని ప్రతి అంగన్వాడీ కార్యకర్త వెలుగు సిబ్బంది కలిసి ప్రతి గ్రామంలో నిర్లక్ష్యులుగా ఉన్న వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ లక్ష్యమని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో, ఏవో, మల్లికార్జున సుజనేంద్ర, వెలుగు సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

హైవే పనులను అడ్డుకోవద్దు : రైతులకు ఆర్డిఓ, చంద్రమోహన్

భూములు కోల్పోయిన రైతులను న్యాయం చేయండి

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని మల్లేపల్లి, పంచాయతీ ఉన్న భూములు ముడమాల పంచాయతీలో, తోట్లపల్లె పంచాయతీ పాపిరెడ్డి పల్లె,హైవే రోడ్డుకు భూములు కోల్పోయిన రైతులు తమ ఆందోళనను బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ కు బాధను

ఎల్లపుచ్చుకున్న రైతులు బుధవారం హైవే పనులను రైతులు అడ్డుకోవడంతో జిల్లా అధికారులు ఆదేశాల మేరకు బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ అక్కడికి వెళ్లి హైవేరోడ్డు పనులను పరిశీలన చేసి భూములు కోల్పోయిన రైతులతో మాట్లాడి వారికి న్యాయం జరిగే విధంగా చూస్తామని రాష్ట్ర ప్రభుత్వం హైవే రోడ్డుకు భూములు కోల్పోయిన ప్రతి రైతు కుటుంబానికి ప్రభుత్వం ఆదుకుంటుందని జరుగుతున్న హైవే పనులను యధావిదంగా జరిగే విధంగా చూడాలని రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చూస్తామని రైతులకు ఆర్డిఓ తెలపడంతో ప్రస్తుతం భూములు కోల్పోయిన వారికి పత్రాల రూపంగా రైతులకు అందిస్తామని అధికారి తెలపడంతో రైతు కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా అధికారులు చూడాలని ప్రభుత్వం కనీసం 50% కూడా రైతులకు చెల్లించకపోవడం బాధాకరంగా ఉంది అన్నారు తమకు భూములు కోల్పోవడం జరిగిందని తమలకు అధికారులే న్యాయం జరిగే విధంగా చూడాలని రైతులు ఆర్టీవో వద్ద బాధను వ్యక్తం చేశారు రైతు సమస్యలపైనే జిల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నారని సమస్యలు పరిష్కరించే విధంగా చూస్తామని జరుగుతున్న రోడ్డుపనులను రైతుల అడ్డుకోవద్దని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహశీల్దార్ జాన్సన్ రీ సర్వే డిప్యూటీ తాహశీల్దార్ సాంబశివారెడ్డి స్థానిక సర్పంచ్ భర్త, నారాయణ యాదవ్ గ్రామ ప్రజలు రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు సహకరించాలి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు పోలీసులు సహాయ సహకారాలు అందించాలని దివ్యాంగుల సంక్షేమ శాఖ రాష్ట్ర అధ్యక్షులు వంగిమళ్ళ రంగారెడ్డి కోరారు.బుధవారం రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ లో సీఐ చంద్రశేఖర్ చేతుల మీదుగా దివ్యాంగుల హక్కుల పోరాట సమితి-2016 ముఖ్యాంశాలకు సంబంధించిన ఈ బుక్కును ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వంగిమళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ ఈ బుక్ లో పొందుపరిచిన ముఖ్యమైన సెక్షన్లు సక్రమంగా అమలయ్యేలా చూడాలని పోలీసులను కోరారు.సెక్షన్ 7/4 ఏబిసిడి ప్రకారం వికలాంగులపై వేధింపులకు హింసలకు అఘాయిత్యాలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకునే బాధ్యతనుండి పోలీసులు తప్పించుకునే అవకాశాలు లేవన్నారు. సెక్షన్ 21 ప్రకారం ప్రభుత్వ ప్రవేట్ స్థలాలలో వికలాంగులకు అనుకూల విధానం చేయాలన్నారు. సెక్షన్ 23/1 ప్రకారం వికలాంగుల ఫిర్యాదులపై రెండు వారాల్లో చర్యలు తీసుకున్నందుకు ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు.సెక్షన్ 35 ప్రకారం ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు.సెక్షన్ 37 ప్రకారం వ్యవసాయ భూమి పట్టాలు,ఇంటి పట్టాలు,ఇంటి నిర్మాణాలు,వినోద కేంద్రాలు,వృత్తి కేంద్రాలు,వ్యాపార స్థలాల్లో దివ్యాంగ మహిళలకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.సెక్షన్ 92 ప్రకారం దివ్యాంగులను కించపరిచిన,భయపెట్టిన,లైంగిక దాడికి పాల్పడిన వారిపై ఆరు నెలల నుండి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందన్నారు.చట్టాలను పోలీసులు అమలుచేసి దివ్యాంగులకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు.

ఈనెల 27న ఇంటి స్థలాలు, సాగు భూమి సాధనకై ఛలో కలెక్టరేట్

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ రాక

జిల్లా సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర వెల్లడి

విశాలాంధ్ర-కడప రూరల్ : కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని విముక్తి చేసి అర్హులైన పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలము ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు రెండు ఎకరాల సాగు భూమి సాధనకై జనవరి 27న జరుగు ఛలో కలెక్టరేట్ జయప్రదం చేయాలని సీపీఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన సిపిఐ జిల్లా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇండ్లు ఇస్తాం, ఇంటి స్థలం ఇస్తాం, రేషన్ కార్డుతో పాటు మౌలిక సదుపాయాలైన రోడ్లు, కాలువలు, వీధిలైట్లు, 24 గంటలు త్రాగునీరు అందిస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలతో ఓట్లు దండు కొని అధికారంలోకి రాగానే ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలిచ్చి ప్రజలు ప్రజా సమస్యలను పూర్తిగా పక్కకు నెడుతున్నారని ఆరోపించారు. దశాబ్దాల తరబడి పేదలు సొంత ఇంటి కల నెరవేర్చు కోవడం కోసం అధికారులు అధికార పార్టీ నేతల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్న ఫలితం దక్కడం లేదన్నారు. గత ఐదు సంవత్సరాల జగన్ పాలనలో జగనన్న కాలనీల పేరుతో కేవలం ఒక సెంటు జాగా ఇచ్చి తక్షణం ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోకపోతే రద్దు చేస్తామన్న షరతులతో భయపడి ప్రజలు ఐదు రూపాయలు పది రూపాయలు వడ్డీలకు అప్పు తెచ్చి కట్టి చేసిన అప్పు తీర్చుకోలేక తాకట్టు పెట్టే పరిస్థితికి వచ్చారన్నారు. నివాస యోగ్యం కానీ ప్రాంతాలలో ఇవ్వడం వల్ల చాలామంది ప్రజలు ఇంటి స్థలాలు తీసుకోవడానికి నిర్మాణం చేపట్టడానికి నిరాకరించారన్నారు. చంద్రబాబు తాను అధికారంలోకి రాగానే గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి 4 లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తి చేయిస్తానని ప్రకటించా రన్నారు, తన ఎన్నికల వాగ్దానాన్ని తక్షణము అమలు చేయాలని ఇంటి నిర్మాణ వ్యయాన్ని ఐదు లక్షలకు పెంచి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. భూమి లేని నిరుపేదలకు రెండు ఎకరాల సాగు భూమి ఇవ్వాలన్నారు. పేదలకు ఇంటి స్థలం ఇవ్వడానికి నిరాకరిస్తున్న అధికారులు కళ్ళముందే విలువైన ప్రభుత్వ వంక వాగో చెరువు రాస్తా, అసైన్డ్, దేవాదాయ, ఈనామ్ , వక్ఫ్, అటవీ భూములు చివరకు స్మశానాలు కూడా వదలకుండా ఆక్రమించి అమ్ము కునే డీకేటి మాఫియా కొమ్ము కాస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన ఠి సర్వే 22 ఏ చట్ట సవరణ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వల్ల ప్రభుత్వ, ప్రైవేటు భూములకు రక్షణ ఉండదని గగ్గోలు పెట్టి తాను అధికారంలోకి రాగానే మూడు చట్టాలను రద్దు చేస్తానని చెప్పిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఆరు మాసాల పాలనలో మొదటి రెండు చట్టాలను పునరుద్ధరించి విలువైన ప్రభుత్వ భూములు పేదల భూములు అడ్డగోలుగా ఆక్రమించుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. జిల్లాలో ఎక్కడ చూసినా అధికార పార్టీ నేతల అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా, ఎమ్మెల్యే ఇంటి సమీపంలో భూ ఆక్రమణలు జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని వారు ప్రశ్నించారు. గతంలో పోరాడి సాధించుకున్న భూ సంస్కరణ చట్టాన్ని అధికార పార్టీ నేతలు చుట్టంగా మార్చుకొని వందల ఎకరాల భూములు ఆక్రమించుకొని చుట్టూ సోలార్ ఫెన్సింగ్, మధ్యలో విలాసవంతమైన ఫామ్ హౌస్ సంస్కృతిని పెంచి పోషిస్తూ వారి కొమ్ము కాస్తున్న రెవెన్యూ పోలీస్ యంత్రాంగం విధి లేక పేదవాడు జానెడు జాగాలో గుడిసె వేసుకుంటే ఆగ మేఘాల మీద గుడిసె పీకి పెట్టి కేసులు పెట్టి జైలకు పంపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను పరిరక్షించి అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు సాగు భూమి పంచాలని సిపిఐ చేపట్టిన దశల వారి పోరాటంలో భాగంగా ఇదివరకే గ్రామ వార్డు సచివాలయాల వద్ద, రెండో దశ తాసిల్దార్ కార్యాలయాల వద్ద మూడోదశ పోరాటంలో భాగంగా కలెక్టర్ కార్యాలయాల వద్ద ఆందోళన జరగనున్నదని, కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య హాజరుకారున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎన్.వెంకట్ శివ, జిల్లా కార్యవర్గ సభ్యురాలు వి. వీరశేఖర్, పి. చంద్రశేఖర్, ఎంవి సుబ్బారెడ్డి ఎన్.విజయలక్ష్మి, జి వేణుగోపాల్, బాదుల్లా, జిల్లా సమితి సభ్యులు జి మద్దిలేటి, వెంకట్ రాముడు, మునయ్య, శంకర్ నాయక్, ఇమ్మానుయేల్, హరి, బ్రహ్మం ఏఐఎస్ఎఫ్ శివశంకర్, అరుణ్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

పార్టీ అండ.. అధైర్య పడకండి :మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర- గాలివీడు: వైస్సార్సీపీ కుటుంబ సభ్యులకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎవ్వరూ అధైర్యపడవాల్సిన పని లేదని మాజీ చీఫ్ విప్,మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ఎంపీడీఓపై దాడి ఘటనలో బెయిల్‌పై విడుదలైన వైస్సార్సీపీ కార్యకర్తలను వారి కుటుంబ సభ్యులను బుధవారం మండల వైస్సార్సీపీ నాయకులతో కలసి పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కేవలం వైస్సార్సీపీ కార్యకర్తలపైనా కేసులు నమోదు చేయించడమే పనిగా పెట్టుకుందని ఎద్దేవా చేశారు. పండగపూట కూడా ఇంటివద్ద లేకుండా తమ కార్యకర్తలను రిమాండ్‌లో ఉంచి ప్రభుత్వ కక్ష సాధింపులతో ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి, నియోజకవర్గ ప్రజలు ప్రశాంతంగా ఉండాలనేదే తమ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జల్లా పద్మావతమ్మ, మాజీ ఎంపీపీ జల్లా సుదర్శన్ రెడ్డి, మండల కన్వీనర్ యదుభూషన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నగభూషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రమేష్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు ఖాదర్ మోద్దీన్, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సమీకృత వ్యవసాయంపై ఫ్రెంచ్ దేశస్థురాలు పరిశీలన

విశాలాంధ్ర-సంబేపల్లె: ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో రైతు చేపట్టిన పాడర్ ఏటీఎం, డిఆర్ పిఎం పద్ధతిలో చేపట్టిన సమీకృత వ్యవసాయ విధానాన్ని ఫ్రెంచ్ దేశస్థురాలు రేణుక జార్జ్ బుధవారం పరిశీలించారు. మండలంలోని దేవపట్ల గ్రామం కట్టుగుత్తపల్లి గ్రామ సమాఖ్యలో టి.నందకళ అనే మహిళ సమీకృత పద్ధతులు అనుసరిస్తున్న విధానంపై పకృతి వ్యవసాయం ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఎన్ఎఫ్ఎలు బి.వెంకట్రమణ నాయక్, పవన్ కుమార్‌లతో కలిసి సందర్శించారు. సమీకృత వ్యవసాయంతో పంట సాగు చేసిన (ఆవులు, కోళ్ళు, బాతులు) రైతుతో పలు అంశాలపై మాట్లాడారు. ఆమె కుటుంబ వివరాలు, వ్యక్తిగత, ఆర్థిక సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంటిఆర్ మానస, డిఎంఎంటి సుబ్రమణ్య అచారి, యూనిట్ ఇంచార్జ్ శ్రీదేవి, నారాయణ, లక్ష్మి, హరిప్రసాద్, సుధాకర్, శివయ్య, సిడిఎఫ్ వెంకటేశ్వర్లు, ఐసిఆర్పి, రైతులు పాల్గొన్నారు.

తాగునీటిని ఇంటి నిర్మాణాలకు వాడితే నాణ్యతాలోపం

మున్సిపల్ కమిషనర్ వి.వి.నరసింహారెడ్డి హితవు

విశాలాంధ్ర - బద్వేలు : చాలా మంది పురపాలక సంఘం ద్వారా అందించే త్రాగునీరు మునిసిపాలిటీ అనుమతి లేకుండా ఇంటి నిర్మాణ పనులకు , స్లాబ్, క్యూరింగ్ ఇతర నిర్మాణ పనులకు వాడుతున్నారు. బ్రహ్మ సాగర్ నుండి మునిసిపాలిటీ అందించే త్రాగునీటి లో తగు మోతాదులో క్లోరిన్ వుండడం వలన సదరు నీటిని స్లాబ్, క్యూరింగ్ ఇతర ఎలాంటి నిర్మాణ పనులకు వాడిన ఇనుము,సిమెంట్ తదితర వాటితో రియాక్షన్ జరిగి ఇంటి నిర్మాణాలు త్వరగా పాడవుతాయి. నీరు సరఫరా చేయు సిబ్బంది నిత్యం తిరుగుతూ ప్రజలకు పై విషయాల అవగాహన కల్పించి ఎవరైతే అట్లు కనెక్షన్ తీసుకున్నరో ఆ కుళాయి కనెక్షన్ లు తక్షణమే తొలగించాలన్నారు. తొలగించక పోతే వారిపై చట్టపరమైన కేసులు కూడా నమోదు చేస్తామన్నారు. అంతే గాకుండా ఆ ఏరియా నీటి సరఫరా సిబ్బంది పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నీటి సరఫరా చేయు సిబ్బంది తరచుగా క్లోరిన్ టెస్ట్ చేస్తూ అవసరమైన జాగ్రతలు తీసుకుంటూ ఉండాలన్నారు. మునిసిపాలిటీ వాటర్ ట్యాంక్ లు ప్రతి నెల శుభ్రం చేస్తూ నాణ్యమైన క్లోరినేషన్ వాటర్ ను అందజేయవలెను.సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని నీరు వదిలే టైమింగ్ తెలియజేయాలని వీధులలో నీరు వదిలేటప్పుడు ఒకే టైమింగ్ మెయింటైన్ చేయాలని తెలియజేశారు. అక్రమ కుళాయిలు అన్నీ కూడా తక్షణమే రెగ్యులర్ చేయించాలని చేయించుకొని పక్షంలో కుళాయిలు తొలగించాలని సిబ్బందికి తెలిపారు. అలాగే ప్రజలందరు కూడా సకాలంలో నీటి పన్నులు తో పాటు అన్ని రకాల పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. నీటి పన్నులు చెల్లించని మొండి బకాయిదారులకు రెడ్ నోటీసులు ఇవ్వడం జరుగుతున్నది.స్పందించక పోతే ఛార్జ్ షీట్ ఫైల్ చేయడంతో పాటు చట్ట పరమైన చర్యలు తీసుకొనబడును ఎక్కడైనా నీటిసరఫరాలో అంతరాయం కలిగితే నేరుగా తమ దృష్టికి తీసుకొని రావాలని తెలియజేశారు.

అర్జీల పరిష్కారం క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-రామాపురం : రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీల పరిష్కార నిమిత్తం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రామాపురం మండలంలో జరిగిన రెవెన్యూ సదస్సులలో వచ్చిన కొన్ని అర్జీలను పరిష్కరించేందుకు క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా బుధవారం ఉదయం రామాపురం మండలాన్ని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, రెవిన్యూ సదస్సులలో వచ్చిన అర్చీల పరిష్కారాల గురించి రామాపురం మండల తాసిల్దార్ కు తగు సూచనలు చేశారు.

రైతులకు పంట నమోదు ఈకేవైసీ తప్పనిసరి : జేడీఏ బి.చంద్ర నాయక్

విశాలాంధ్ర -సుండుపల్లె : మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి రైతు పంట నమోదుతో పాటు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ బి.చంద్ర నాయక్ పేర్కొన్నారు,బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా టి. సుండుపల్లి-3 రైతు సేవా కేంద్రం పరిధిలోని పెద్దమాదిగపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖ అధికారులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ బి. చంద్ర నాయక్ జేడీఏ మాట్లాడుతూ ఈ రబీ సీజన్లో రైతులు ఈ పంట నమోదు సంబంధిత ఆర్.ఎస్.కే సిబ్బంది దగ్గర నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే ఈ కేవైసీ కూడా కచ్చితంగా చేయించుకోవాలన్నారు. వాటి ప్రయోజనాలను కూడా వివరించారు. ముఖ్యంగా రైతు సోదరులను ఉద్దేశించి ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలన్నారు. పంటలలో ఆశించే చీడపీడలు తెగుళ్ల యొక్క ఉధ్రితిని యన్ పి ఎస్ ఎస్ అనే యాప్ ద్వారా తెలుసుకొని వాటి నివారణ చర్యలను

కూడా చేపట్టవచ్చునన్నారు.క్షేత్రస్థాయిలో ఈ యాప్ పనితీరును కూడా పరిశీలించారు. అదేవిధంగా ఈ రబీ సీజన్లో ఉలవ పంట సూపర్ చెక్ రికార్డును కూడా క్షేత్రస్థాయిలోకి వెళ్లి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ మహబూబ్ బాషా, వెంకట మోహన్ వ్యవసాయ అధికారి (టెక్నికల్) జెడిఎ కార్యాలయం, ఆర్ ఎస్.కే ముకుంద, రామకృష్ణ, ఏ.పీ సీ.యన్ ఎఫ్ సిబ్బంది రామాంజులు, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.